స్థాపితం 1925 రిజిస్టర్ నెం. H 15

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 285 :: హైదరాబాద్ 17-11-1961 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్‌కు 2,17,000 డాలర్లు

న్యూఢిల్లీ, నవంబరు 16

భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో "విస్తృత సుపోషకాహార పంపిణీ కార్యక్రమం" నిర్వహణలో యునైటెడ్ నేషన్స్ శిశు సంక్షేమసంస్థ భారతదేశానికి సహాయపడుతోంది. లోకసభలో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ పై విషయం తెలియజేశారు. యింతవరకూ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆసహాయాన్ని ఉపయోగించుకున్నాయనీ, సాంకేతిక సరఫరాలూ, సాధన సామగ్రులూ స్టయిపెండులూ-యీమొదలైన వాటికిగాను ఆ రెండు రాష్ట్రాలకూ వరుసగా 165000 డాలర్లూ, 217000 డాలర్లూ కేటాయించబడిందని శ్రీ కర్మార్కర్ వెల్లడించారు.

విద్యుత్ హృదయం అమర్చబడిన బాలుడు

బోస్టన్, నవంబర్ 16:- ఇక్కడి 8 సంవత్సరాల బాలకునికి హృదయ స్పందనాన్ని కల్గించడానికి "విద్యుత్ మోటార్" అమర్చబడినది. ఈ బాలుడు తన శేష జీవితాన్ని ఈ విద్యుత్ పరికరం ఆధారంగానే గడుపాలి. బాలుని పేరు లారీగ్రాస్, గత అక్టోబర్ లో శస్త్రచికిత్స జరిపించుకున్నాడు. హృదయానికి ఏర్పడిన ఒక రంధ్రాన్ని పూడ్చడానికి జరిగిన ఈ ఆపరేషన్ విజయవంతం కానందున రెండవసారి గూడా శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చినది. శస్త్రవైద్యులు ఈతని ఉదరంలో ఒక ట్రాన్సిస్టర్ సెట్టును ఉంచి స్టెయిన్‌లెస్ తీగెలతో హృదయానికి కలిపారు. ఐదేళ్ళ కొకసారి ఈ ట్రాన్సిస్టర్‌ను మార్చాల్సి ఉంటుంది.

ఉభయ పాకిస్తాన్‌లకు ఇండియా మీదుగా రైల్వే సౌకర్యం

పాకిస్తాన్ నుండి గ్యాస్ కొనుగోలు

భారత ప్రభుత్వ దృక్పథంపై లోకసభలో మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 16

గనులు, చమురు మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నేడు లోకసభలో శ్రీ డి.సి. శర్మ ప్రశ్నకు జవాబిస్తూ భారతదేశానికి గ్యాస్ సరఫరాచేసే విషయమై పాకిస్తాన్ నుండి యింతవరకూ నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ రాలేదని అన్నారు.

పాకిస్తాన్ భారతదేశానికి చేచురల్ గ్యాస్‌ను అమ్మడానికి సంతోషిస్తుందని కొన్ని సూచనలు వచ్చినవని ఆయనన్నారు.

భారత ప్రధాని, పాకిస్తాన్ అధ్యక్షులు యిటీవల సమావేశమైనప్పుడు భారతదేశానికి గ్యాస్ సరఫరా హెచ్చించబడిందని శ్రీ మాలవ్యా అన్నారు. ఈ ప్రశ్నను యింతకు ముందు భారత-పాకిస్తాన్ ఆర్థిక మంత్రుల సమావేశములో చర్చించడము జరిగింది. అయితే ఆతరువాత యీ విషయమై పాకిస్తాన్ నుండి నిర్దిష్టమైన సూచనలేవీ భారతదేశానికి చేరలేదని మంత్రి అన్నారు.

పాకిస్తాన్ సూచన దృష్ట్యా భారత ప్రభుత్వము యీ ప్రశ్నను పూర్తిగా పరిశీలిస్తున్నదన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వముకూడ యీవిషయము పరిశీలిస్తుందని ఆశిస్తున్నాము. సూయిగ్యాస్ నే చేచురల్ గ్యాస్‌ను పాకిస్తాన్ నుండి కొనడానికి భారతప్రభుత్వము అంగీకరించగలదన్నారు.

సూయిగ్యాస్ అర్థికంగా ప్రోత్సాహకరమైనదే కాదని గుజరాత్ ప్రభుత్వము నియమించిన కమిటీ అభిప్రాయపడిందా అని శ్రీ ఎన్. జి. గోరే ప్రశ్నించగా ఆ విషయము తమకు తెలియదని శ్రీ మాలవ్యా అన్నారు.

ఢిల్లీకి శ్రీ కృష్ణమీనన్ ప్రయాణం

అవసరమైతే జనరల్ అసెంబ్లీకి తిరిగి వస్తాడట

ఐక్యరాజ్యసమితి, నవం 16

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతప్రతినిధివర్గం నాయకుడుగా వ్యవహరిస్తున్న భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ భారతపార్లమెంట్ శీతాకాల సమావేశంలో పాల్గొనేనిమిత్తం గతరాత్రి విమానంలో లండన్‌లో బయలుదేరి లండన్ వెళ్ళారు. అక్కడనుండాయన ఢిల్లీ వెడుతారు.

శ్రీ మీనన్ లండన్‌లో బయలుదేరేముందు విలేకర్లతో ముచ్చటిస్తూ యిక్కడ చర్చల పరిశీలనిట్టి అవసరమైతే తాను తిరిగి జనరల్ అసెంబ్లీ సమావేశానికి వస్తానన్నారు.

నిన్న ప్రతిపాదించిన నిరాయుధీకరణ ముసాయిదా తీర్మానాన్ని రష్యా, అమెరికా బలపర్చగలవని ఆశిస్తున్నానన్నారు. ఆతీర్మానం పాక్షికంగా లేదన్నారు. అది ఒకదేశం ఒత్తిడిచేసిందికూడా కాదు. ఏదేశానికీ గౌరవభంగాన్ని కల్గించదన్నారు.

ఇండియాకు పశ్చిమ జర్మనీ పరపతి సౌకర్యం

12కోట్ల 51లక్షల మార్కులిస్తూ ఒప్పందం

బాన్, నవంబరు 16

పశ్చిమ జర్మనీ ప్రభుత్వము భారతదేశానికి 12 కోట్ల 51లక్షల మార్కుల పరపతిని కల్పించడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందముమీద నిన్న బాన్ నగరములో భారత రాయబారి బద్రుద్దీన్ తయాబ్జీ, పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డా॥ హెన్రిక్ వాన్ బ్రెంటానోలు సంతకాలు చేశారు.

రూబుల్ విలువ హెచ్చింపు నిర్ణయం

మాస్కో, నవం 16

1961 జనవరి మొదటి తేదీ నుండి రూబుల్ విలువను హెచ్చడానికి సోవియట్ ప్రభుత్వం నిర్ణయించినది. ఇప్పుడు యు. ఎస్. డాలర్‌కు నూరు కోపెక్కులు ఐతే ఇక వచ్చే సంవత్సరంనుండి 90 కోపెక్కులు మాత్రమే లెక్కకట్ట బడుతవి.

రాష్ట్ర శాసనమండలి శ్రీపి. సూర్యచంద్రరావు

కాంగ్రెసుఅభ్యర్థిగా నిర్ణయం

హైదరాబాద్, నవం 16

రావు అచ్చారావు మృతివల్ల రాష్ట్ర శాసనమండలికి అసెంబ్లీనియోజకవర్గంనుండి ఏర్పడిన ఖాళీకి శ్రీ పసల సూర్యచంద్రరావును కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టుటకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎలక్షన్ కమిటి నేటి మధ్యాహ్నం ఏకగ్రీవంగా నిర్ణయించినది. శ్రీ సూర్యచంద్రరావు ఆంధ్ర అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ సోషలిస్టుగావుండి ఈమధ్య కాంగ్రెసులోచేరారు.

అన్నిదశల విద్యకూ తగు సాహిత్యం

ఎన్నికచేయాలని నైతిక, మత విద్యాసంఘానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, నవం 16

తన సిఫార్సుల్ని యిప్పటికే సమర్పించిన నైతిక, మత విద్యా సంఘం విద్యలలోని అన్నిదశలకూ తగుసాహిత్యాన్ని ఎన్నిక చేయవలసిందిగా కోరబడినట్లు రేడియో సమాచార మంత్రి డా॥ బి. వి. కేస్కార్ నేడు లోకసభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

అంధులకు ఉద్యోగాలు

బొంబాయి, నవంబర్ 15

బొంబాయి నగరములోని పారిశ్రామిక సంస్థలలో 114 మంది అంధులకు ఉద్యోగాలివ్వబడినవి. వీరిలో ఇద్దరు స్త్రీలు కలరు.

దృష్టిఉన్న ఇతరులకువలెనే వీరికి సమాన వేతనాలు సమానమైన పని ఇవ్వబడుతున్నది. వీరిలో 54 మంది టెక్స్‌టైల్ మిల్లుల్లో ఇద్దరు అంధస్త్రీలు రేడియోకంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు.

మద్రాసు వరదబాధితులు

సైగాన్‌లోని ఒక భారతీయ ముస్లింమహిళచే 2వేలు విరాళం

మద్రాసు, నవం 16

సైగాన్‌లో నివసిస్తుండే ఒక భారతీయ ముస్లిం మహిళ మద్రాసు నగర వరదబాధితులసహాయానికై మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు రు.2 వేలు అందజేసింది.

ఇటీవలి కుంభవృష్టి వల్ల నగరములోని లక్షన్నర మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరి పునరావాస సౌకర్యాలకై 5 లక్షలైనా అవసరమవుతుందని మద్రాసు మేయర్ ఒక ప్రకటనలో తెలిపి ఉన్నారు.

ప్రధాని నెహ్రూ 71 వ జన్మదినోత్సవ సందర్భంగా వందలాది స్త్రీలు, పురుషులు, పిల్లలు, ఈ నెల 14 వ తేదీన శ్రీ నెహ్రూను దర్శించి తమ శుభాశంసల అందచేశారు.

బోధనాభాషగా ప్రాంతీయ భాష

తొందరపాటుతో గాక క్రమేణా అందుకు తగు చర్యలు గయికొనాలని శ్రీ దేశ్‌ముఖ్

జబల్‌పూర్, నవం 16

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్‌సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాంతీయ భాషల్ని బోధనా భాషలుగా ప్రవేశపెట్టే పని క్రమేణా జరుగాలనీ, తొందరపాటు చర్యలు కూడదనీ అన్నారు.

ప్రాంతీయభాషనుబోధనాభాషగా ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని చేపట్టేముందు బలమయిన భాషగా దాన్ని రూపొందించాల్సివున్నారు. ప్రస్తుతపరీక్షా విధానంలో మార్పు అవసరమన్నారు.

స్థానిక మహారాష్ట్ర సమాజ్ వారు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ బొంబాయి సమస్యపై తాను కేంద్ర మంత్రివర్గం నుండి రాజీనామా యివ్వాల్సి వచ్చిన కారణాల్ని ప్రస్తావించారు. బొంబాయి నగరాన్ని మహారాష్ట్రనుండి వేరుచేస్తే రాష్ట్రంఎన్నో ఆర్థిక చిక్కుల్ని ఎదుర్కొనవలసి వచ్చేదన్నారు.

రాష్ట్రకాంగ్రెస్‌లో ఐక్యతాసాధనకు పూర్తిసహకారం

శ్రీ పళ్లంరాజు కృషికి తోడ్పడవలసిందిగా మంత్రి శ్రీ అల్లూరి విజ్ఞప్తి

హైదరాబాద్, నవం 16

ఎ. పి. సి. సి. అధ్యక్షుతను శ్రీ పళ్ళంరాజు అంగీకరించే విషయమైతుది పరిష్కారం ఇంకా రూపొందలేదు.

నేడు ఢిల్లీనుండి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వెంట హైదరాబాద్‌కు తిరిగివచ్చిన పళ్ళంరాజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని ఇరువర్గాల నాయకులతో తాము సంప్రదించగలమని తెలిపారు.

శ్రీ పళ్ళంరాజు, అల్లూరి ఢిల్లీ నుండి రాగానే ముఖ్యమంత్రిని కలుసుకొని సంప్రదింపులు జరిపారు. ఎ. పి. సి. సి. అధ్యక్షతను స్వీకరించడానికి అంగీకరించిన శ్రీ పళ్ళంరాజు కార్యవర్గాన్ని పునర్నిర్మించే స్వేచ్ఛ కావాలని కాంగ్రెస్ ఎన్నికల కమిటిలో తమ స్థానే శ్రీ నరోత్తమరెడ్డిని సభ్యునిగా తీసుకోవాలని కోరిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు.

శ్రీ పళ్ళంరాజు రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఉభయ వర్గాలతో సంప్రదించిన మీదట నూతన కార్యవర్గాన్ని ఏర్పరచగలమని పత్రికలవారికి తెలిపారు. పళ్ళంరాజు కాంగ్రెస్‌లోని అధికార పక్షంవారిని యునైటెడ్ ఫ్రంట్ వారిని కలిశారు. రేపుగూడా యునైటెడ్ ఫ్రంట్ నాయకులతో సంప్రదిస్తారు.

నేటి ఉదయం ముఖ్యమంత్రి వసతి గృహంలో జరిగిన సంప్రదింపుల్లో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి కార్మిక వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, సహకార దేవాదాయ శాఖలమంత్రి, కల్లూరి చంద్రమౌళి విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావు గారలు పాల్గొన్నారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు నేడు విడుదలచేసిన ఒకప్రత్యేక ప్రకటనలో, ఢిల్లీలో తాము కాంగ్రెసు అధ్యక్షునితో సాగించిన సంప్రదింపుల్లో ఆంధ్ర కాంగ్రెసులో ఐక్యతసాధనకు సంపూర్ణసహకారాన్ని ఇవ్వగలమని తెలిపినటుల పేర్కొన్నారు. ఆంధ్ర కాంగ్రెసు విభేదాల పరిష్కారానికి శ్రీ పళ్ళం రాజు చేసే కృషికి తాము తోడ్పడగలమని హామీ ఇచ్చారు. శ్రీ అల్లూరి తమ మిత్రులను గూడా వారి సహృద్భావ సహకారాల ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు.

సిలోనులోని భారతీయులు

పౌరస్వత్వ సమస్యపై త్వరలో సంప్రదింపులు

కొలంబో, నవంబరు 16

సిలోన్‌లోని భారతీయుల పౌరస్వత్వ సమస్యపై సిలోన్ ప్రభుత్వం త్వరలో భారతప్రభుత్వంతో సంప్రదింపుల ప్రారంభించగలదని సిలోన్ ఆర్థికమంత్రి ఫెలిక్స్‌డియాస్ భండారు నాయకే తెలిపారు.

జూద గృహాలపై దాడి

హైదరాబాద్, నవం 16

గౌలిపూరాకు చెందిన షేక్ అహ్మద్, ముఖ్తార్‌గంజ్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్, గౌలిగూడ, లోని శ్యామ్‌లాల్ ఈశ్వర్‌లాల్ల ఏజెంటు అబ్దుల్ రషీద్‌ను జూదపు కేసులలో పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా రు. 80, కొన్ని జూదపు పత్రాలను పోలీసులు తమ స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేయబడినవారు తర్వాత బెయిలుపై విడుదల చేయడం జరిగింది.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇచ్చేపద్ధతి

నిషేధించాలని లోకసభలో ప్రతిపక్ష సభ్యుల వాదన

కొత్తఢిల్లీ నవంబర్ 16

రాజకీయ పక్షాలకు జాయింట్‌స్టాక్ కంపెనీలు విరాళాలు ఇచ్చే పద్ధతిని నిషేధించాలని ఈరోజు కంపెనీల చట్టపు సవరణ బిల్లుపై నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు పలువురు వాదించారు.

పార్లమెంటు సంయుక్త సెలక్టు కమిటీ తన నివేదికలో ఈ బిల్లులో రాజకీయ పక్షాలకు విరాళాలు ఇచ్చే నిబంధనల మేరకు ఎట్టి మార్పుల సూచించకపోయినా సభ్యులు నేటి చర్చను అవకాశంగా తీసుకొని ఈ పద్ధతి ప్రజాస్వామ్య మూల సూత్రాలకే భంగకరమైనదని విమర్శించారు.

చర్చలో పాల్గొన్న ప్రతిపక్షాల ప్రతినిధులు అశోకమెహతా, హీరేన్ ముఖర్జీ, ఎమ్. ఆర్. మాసానీ రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇచ్చే అవకాశాన్ని బిల్లులో లేకుండా చేయాలని పరిశీలిప్రాయాన్ని వ్యక్తం చేసినా కాంగ్రెసు సభ్యులలో మాత్రం ఈ విషయం కొంత వైవిధ్యం కల్పించింది.

ఠాకుర్ దాసుభార్గవారాధే లాల్ వ్యాస్ బిల్లు ప్రస్తుత రీతిలోనే ఉండాలని సమర్థించారు. ఇట్టి విరాళాలు ఇచ్చే అవకాశం లేకుండా చేయడం ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమన్నారు. మరో ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు రామ్‌సింగ్ జి భాయివర్మ రామకృష్ణగుప్త ఈ విధానాన్ని వ్యతిరేకించారు.

స్వతంత్రపార్టీ ప్రతినిధి ఎం ఆర్. మాసాని మినహా మిగతా సభ్యులు ఈ బిల్లును బలపరచారు.

భాగల్పూర్‌లో పులుల బెడద

మూడు వందల మందిని చంపి తిన్న తీరు

భాగల్పూర్, నవంబరు 16

ఇక్కడ 30 మైళ్ల సమీపంలోగల బాంకా అడవిలోని పులులు మానవుల చంపి తిన్న రెండు సంవత్సరాలలో ఈ జిల్లాలో మూడు వందల మంది ప్రాణాలను తమ పొట్టబెట్టుకున్నవి. ఇప్పుడు ఆ పులుల వధించడానికి తగు ఏర్పాట్లు చేయబడినవి.

డెనిస్ మంత్రివర్గం రాజీనామా

కోపెన్‌హేగన్, నవంబరు 16

లిబరల్ కంపన్ నాయకత్వంలో గల డెనిష్ మంత్రివర్గం నేడు రాజీనామా ఇచ్చింది.

కల్పనకై రావల్పిండిలో సంప్రదింపులు

వివరాల పరిశీలనకు ఉపసంఘాల నియామకం

రావల్పిండి, నవంబరు 16

భారతదేశంమీదుగా ఉభయ పాకిస్తానులకు సరాసరి రైళ్ళ రాకపోకల సౌకర్యాల్ని అదే విధంగా తూర్పుపాకిస్తాను మీదుగాఆస్సాం పశ్చిమబెంగాల్‌లకు రైల్వే సౌకర్యాల్ని కల్పించుటకు ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధివర్గాలు ఇక్కడ సంప్రదింపులు ప్రారంభించినవి.

ఈప్రతిపాదనల సవివరంగా చర్చించుటకై రెండు ఉపసంఘాలు నియమింపబడినవి. నేటి సంప్రదింపులు రెండుగంటలపాటు నడచినవి. రేపు ఈ ప్రతినిధివర్గాలు ఉపసంఘాల నివేదికల పరిశీలించగలవు.

ఈరోజు సంప్రదింపులు సుహృద్భావ వాతావరణంలో కొనసాగినవని ఐతే నేడు ప్రాథమిక అంశాల పరిశీలన మాత్రమే జరిగిందని సమావేశానంతరం పాకిస్తాను ప్రతినిధివర్గ సభ్యుడు ఒకరు మాటాడారు.

భారత ప్రతినిధి వర్గానికి రైల్వే బోర్డు చైర్‌మెన్ కర్నైల్ సింగ్ పాకిస్తానుకు ఆదేశ రైల్వేబోర్డు చైర్‌మెన్ సుహుర్వర్దీ నాయకత్వం వహిస్తున్నారు.

సింధునదీజలాల ఒప్పందం

నేడు పాకిస్తాను మంత్రిమండలి సింధునదీజలాల ఒప్పందాన్ని ధ్రువీకరించినది. గత సెప్టెంబరులో ఉభయ దేశాల ప్రధానులు కరాచీలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. భారత ప్రభుత్వంతో ఈ ఒప్పందం పత్రాల మార్పుకుని రావడానికై ఈ నెలాఖరులో పాక్ ప్రభుత్వ సహజ సంపదల మంత్రాంగ కార్యదర్శి జి. మునీరుద్దీన్ ఢిల్లీ వెళ్ళుతున్నారు.

27 గురు కార్పొరేటర్ల వాకౌట్

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం నుండి

హైదరాబాద్, నవంబర్ 16

బొంబాయిలో జరిగే అఖిల భారత మున్సిపాలిటీ సభలో పాల్గొనుటకు హైదరాబాదు కార్పొరేషన్ పది నుండి కాంగ్రెస్ కార్పొరేటర్లుగలప్రతినిధివర్గాన్ని పంపుతున్నది. దీనిలో ప్రతివక్షాలకు స్థానం ఇవ్వబడలేదని అక్షేపణమూచనగా ఈరోజు కార్పొరేషన్ సమావేశమునుండి 27 గురు సభ్యులు వాకౌట్ చేశారు.

వాకౌట్ చేసినవారిలో మజ్లిస్ సభ్యులు 11 మంది, యునైటెడ్ జన్‌సంఘ్ కమిటీసభ్యులు నల్గురు, సోషలిస్టు ఒకరు, స్వతంత్రులు ఏడుగురు కలరు.

భికుక గృహం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రు. 61 వేల ఖర్చుతో భికుక గృహాన్ని నడిపేందుకు ఒక స్కీమును మంజూరుచేసింది. ఈగృహంలోభికుక వందమందికి వసతి కల్పించబడుతుంది. వారికి వివిధ వృత్తులు నేర్పబడుతవి. ఈగృహానికి కేంద్ర ప్రభుత్వం రు. 18 వేల 5 వందలు, రాష్ట్రప్రభుత్వం రు. 26 వేలు గ్రాంటుగా ఇవ్వాలని అభ్యర్థించబడినది.

ఎస్టేట్లకు నష్టపరిహారం

ఆంధ్ర బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 16

మద్రాసు షెడ్యూల్డు ప్రాంతాల ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పిడి) (ఆంధ్రప్రదేశ్ సవరణ) నిబంధన (1960) కు రాష్ట్రపతి ఆమోదము తెలిపారు.

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో స్వాధీనపరుచుకున్న ఎస్టేట్లకు సెటిల్‌మెంటు రేట్లప్రకారంగాక మొత్తము పాలుసరి రైత్వారీ రేట్లప్రకారం నష్టపరిహారం చెల్లించడానికి యీనిబంధన ఆంధ్రప్రభుత్వానికి అధికారమిస్తోంది.

ఇప్పుడు అమలులోవున్న చట్టం ప్రకారం నష్టపరిహారమొత్తాన్ని నిర్ణయించి, చెల్లించేముందు సర్వే, సెటిల్‌మెంటు పనులు నిర్వహించవలసివుంది. వీటి నిర్వహణకు సంబంధించి కొన్ని ఇబ్బందులను తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం యీచర్య తీసుకుంది.

రు. 11 వందల మున్సిపల్ గ్రాంటు

బాలుని కోల్పోయిన కుటుంబానికి

హైద్రాబాద్, నవం 16

గత సెప్టెంబర్ 27 వ తేదీన మురుగుకాల్వలోపడి కొట్టుకొనిపోయి మరణించిన రామకృష్ణయ్య అను 8 సంవత్సరాల బాలుని తల్లిదండ్రులకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రు. 1100 సహాయ భృతిగా మంజూరు చేసినది.

కలోంజీ దురాక్రమణ విధానాలు

ఐక్యరాజ్యసమితి కమాండు తీవ్ర విమర్శ

లియోపాల్డువిల్, నవం 16

దక్షిణ కసై రాష్ట్రపు అధిపతిగా ప్రకటించుకున్న ఆల్బర్ట్ కలోంజి దురాక్రమణ విధానాలను తీవ్రముగా విమర్శిస్తూ ఐక్యరాజ్యసమితికమాండు ఒక ప్రకటన చేసింది. కలోంజి సేవలచర్యలను నిరోధించడానికి ఆదేశాలివ్వబడ్డాయట.

కసైలో యుద్ధవిరమణ ప్రకటనను కలోంజి ఉల్లంఘిస్తానని ప్రకటించిన తదుపరి ఐక్యరాజ్యసమితి కమాండు యీ ఆదేశము ప్రకటించింది.

జపాను యువజన ప్రతినిధివర్గం

బొంబాయి, నవంబరు 16

భారతదేశంలో ప్రస్తుతం పర్యటన జరుపుతున్న జపాను దేశాపు సౌహార్ద యువజన ప్రతినిధివర్గం యీ వారాళ ఇక్కడ ఫిల్మ్సిటీలాంటి సందర్శించి, కొన్ని డాక్యుమెంటరీ చిత్రాలను చూసింది.

జపాను ప్రభుత్వం నియమించిన కేంద్ర యువజన సమస్యల సమితి ఈ ప్రతినిధివర్గాన్ని పంపింది. అందులో 17 మంది సభ్యులున్నారు.

స్వాతంత్ర్యసిద్ధిఅనంతరం భారతదేశం సాధించిన సర్వతోముఖాభివృద్ధి యీ డాక్యుమెంటరీలలో ప్రతిబింబితమయిందని ఆప్రతినిధివర్గం నాయకులు ప్రొఫెసర్ మిటాకే కటయామే అన్నారు.

మహోన్నత పనితనంకోసం

శక్తి

ప్రతి పారిశ్రామిక, వ్యావసాయిక అవసరాలకోసం జ్యోతి ఎలక్ట్రిక్ మోటర్ వుంది. వివిధ రకములు లభించును. సమమైన, నిలువైన, స్క్విర్రెల్ కేజ్, స్లిప్‌రింగ్, పాదారణ టెక్స్‌టైల్ అవసరానికీ, గట్టి షరియు బోలు షాఫ్ట్ రకములు

1000 H. P. వరకు రేటింగులు.

లారీ పరిశ్రమలు వారి పెద్ద ఎంక్షిక్ మోటర్ల అవసరాలకు జ్యోతినే ఎన్నుకొంటారు.

-ఇదొక జ్యోతి ప్రత్యేకత.

Quality is our Creed



జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా-3

బ్రాంచి ఆఫీసు:-
69-C రాష్ట్రపతిరోడ్, కింగ్స్‌వే, సికింద్రాబాద్.

డీలర్ బ్యూటర్లు:-
మెసర్స్:- ఇండియన్ కమర్షియల్ కంపెనీ, ప్రయివేట్ లిమిటెడ్.. కర్బలా మైదాన్, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 74774
బ్రాంచ్ ఆఫీసు: రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6925.

చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ

(పత్రీ సుల్తాన్ అండ్ సన్స్)

యొక్క సూపర్ వైజర్ జనాబ్ సర్దార్ సుల్తాన్ గారిట్లు తెలుపుచున్నారు:

సుమారు 16 సంవత్సరముల నుండి డాక్టర్ లుఖ్మాన్ నేత్ర పరీక్షా నిపుణుని రోగిగా ఉంటిని 3, 4 సంవత్సరాలనుండి అవసరమైనపుడెల్ల నా కంటి పరీక్ష చేయించి వారి కార్ఖానాలో వారి పర్యవేక్షణలోనే సిద్ధము చేయబడిన కంటి అద్దములు వాడుచున్నాను. కండ్లకు మేలుకలిగినట్లు అనుభవమువల్ల తెలిసినది. కాని గత సంవత్సరం నా స్నేహితుని సలహాపై హైదరాబాద్ లోని వేరొక నేత్రపరీక్షకుని కంటిజోడు సిద్ధముచేయు వారి నుండి ఒక జోడు చేయించి కష్టముగా ఇంతవరకు వాడుచుంటిని కాని తుదకు రెండవసారి మన పురాతన నేత్ర పరీక్షకులు డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ తో వారిషోరూం "జనరల్ ఆస్పిట్యల్" నిజాంషాహిరోడ్ కు పోవలసి వచ్చినది. డాక్టర్ గారితో పరీక్షచేయించి వారిచ్చినఅద్దములు వాడగా ఏలాటి ఇబ్బందిలేక పని చేసుకోగలుగుచున్నాను. కావున నేను డాక్టర్ గారి కంటిపరీక్షా నిపుణత్వం మరియు వారికిగల అనుభవము విషయమై సాటిలేనివారని ఘంటాపథంగా చెప్పుటకు సంతసిస్తున్నాను. దేశపు ప్రఖ్యాత అనుభవముగల సివిల్ సర్జన్ మరియు ఉస్మానియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ లుఖ్మాన్ గారి నుండి కంటిజోడు తీసుకొని, వాడుచు లుఖ్మాన్ గారి ఫ్రేక్షన్ గది యొక్క ఏర్పాట్లు డాక్టర్ గారి పాండిత్యముకు మచ్చుతునకయని డాక్టర్ పండిట్ గారి పత్రికాప్రకటన చదువుచు నాకును వారేకంటి డాక్టర్ గదాయని సంతోషపడుచుందును. నిజానికి డాక్టర్ పండిత్ గారు తన అనుభవమువల్ల వ్రాసిన ప్రకారం అక్షరాలనిజము కావున సాటి ప్రజానీకమునకు నా సలహా ఏమనగా మీరు డాక్టరుగారి అనుభవముతో లాభపడగలరు. డాక్టర్ లుఖ్మాన్ గారి ఆయురారోగ్యాభివృద్ధిని కోరుచు నా అభిప్రాయమును ముగించుచున్నాను.

మొహమ్మద్ సర్దార్ సుల్తాన్

తేది. 1 జులై 1960

మీరును మీ నేత్ర పరీక్ష, కంటిజోళ్ళకై దేశపు ప్రఖ్యాత నేత్ర చికిత్సా నిపుణుని సలహాపొందండి.

(సంస్థ)

ఇండియా-పాకిస్తాన్ ఆర్థిక మంత్రుల సమావేశం

ఢిల్లీలో 23 నుండి 25 వరకు

కొత్తఢిల్లీ, నవం 16

ఇండియా, పాకిస్తాన్ ఆర్థికమంత్రుల సమావేశము మిగిలి ఉన్న ఆర్థిక వివాదాల పరిశీలనకై ఢిల్లీలో ఈనెల 23 నుండి 25 వరకు జరుగుతుంది. ఈ సంప్రదింపులకు ముందు 22వ తేదీన ఉభయ దేశాల అధికారుల సమావేశం జరుగుతుంది.

పాకిస్తాన్ ప్రతినిధివర్గములో ఆర్థిక కార్యదర్శి హఫీజ్ అబ్దుల్ మజీద్, ఆర్థికసలహాదారు ఎమ్ ఎ. ముజఫర్ లు ఉంటారు.

జమియామిలియా

ప్రిన్స్ ముకర్రంజాచే 12 వేలు విరాళం

హైదరాబాద్, నవం 16

ఢిల్లీలో గతవారంజరిగిన జమియా మిలియా 40 వ వార్షికోత్సవ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రో వైస్ఛాన్సెలర్ ప్రిన్స్ ముకర్రంజా రు. 12 వేలు విరాళం ఇచ్చినట్లు తెలిసింది.

నవంబరు 10 న ప్రధాని నెహ్రూ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ కేంద్ర విద్యాశాఖ తరపున లక్షరూపాయల గ్రాంటును ప్రకటించడం పాఠకులెరిగినదే. ఆమరునాడు ప్రిన్స్ ముకర్రంజా ప్రసంగిస్తూ క్రమశిక్షణావశ్యకతను పేర్కొన్నారు. నవంబరు 14న రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ప్రసంగించారు.

కేంద్ర విద్యామంత్రి డా॥ కేశుమాలి 20 వేలు, తదితరులు 30 వేలు విరాళాలు ప్రకటించారు.

స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

కొత్తఢిల్లీ, నవంబర్ 16

స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ ఇంతవరకు తన ఉత్పత్తులపై పొందుతున్న పన్నుల రహిత రాయితీని వదలుకొన నిశ్చయించుకున్నది. ఈ కర్యంవల్ల ఈ కంపెనీ ఏటా రు. 1.12 కోట్లమేరకు ప్రయోజనాన్ని పొందుతూ ఉండెను.

కార్వరి సం॥ కార్తిక బ॥ త్రయోదశి
ఉ 9-43 చిత్త ఉ 8-20
ప వ 1-39 మొ: 8-10 వరకు
(శాలివాహన శకము: 26-8-1882)
1960 నవంబరు 17 గురువారము

> "అది బెట్టిదంపు వెరవున
> మృదుభూతో పాయమునను మెయికొనద
> ప్రజం బొదువ వలయు
> నాజ్ఞాం పదగల సాకత
> ముతోడఁ బతి యవ
> హితుఁ డై."
>
> - భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 17

గురువారము

మూడవ సాధారణ యెన్నికలు

ఇప్పటివరకు మన దేశములో రాజ్యాంగము ననుసరించి 1952 సంవత్సరములోను, 1957 సంవత్సరములోను రెండు పర్యాయములు సాధారణ యెన్నికలు జరిగినవి. ప్రపంచములో జనాభాదృష్ట్యా అన్నిటికన్న పెద్ద ప్రజాస్వామికము భారతదేశము కాని ప్రజాస్వామిక వ్యవస్థకు మన దేశములో పన్నెండు సంవత్సరాల వయసు మాత్రమే. అయినప్పటికిని, గడచిన రెండుయెన్నికలనుపరిశీలించినప్పుడు, దేశములో ప్రజాస్వామిక వ్యవస్థకు గట్టిపునాదులు నిర్మింపబడుచున్నవని చెప్పవచ్చును. ప్రజాస్వామ్యము చక్కగా రూపొంది, దృఢపడుట మీదనే మన దేశ భవిష్యత్తు ఆధారపడియున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును. విదేశాలలో ప్రజాస్వామిక వ్యవస్థల పరిణామముతో పోల్చినప్పుడు, మనము సిగ్గుపడవలసిన దావంతయు లేకపోవుటయేగాక గర్వించదగినదికూడ కలదని నిస్సంశయముగా చెప్పవచ్చును.

మూడవ పర్యాయము మన దేశములో యెన్నికలుజరుగుటకు యింక నొక సంవత్సరము మీద కొన్ని నెలల వ్యవధిమాత్రమే యున్నది. 1962 సంవత్సరము మార్చినెలలోమనదేశమునసాధారణయెన్నికలను నిర్వహించుటకు నిశ్చయించబడినది. ఈ విషయమై వెలువడిన అధికార ప్రకటన పత్రికలలో ప్రకటితమైనది. ఈ ప్రకటనలోని వివరాలు గమనించదగియున్నవి. గడచిన రెండు యెన్నికల అనుభవము దృష్ట్యా మూడవ పర్యాయము జరుగనున్న సాధారణ యెన్నికలలో కొన్నిమార్పులుచేయబడినవి. ఈ మార్పులు గమనించ దగియున్నవి. అధికార ప్రకటనను పరిశీలించినప్పుడు, మన దేశములో గడచిన పన్నెండు సంవత్సరాలలో ప్రజాస్వామికమైన కొన్ని సత్సాంప్రదాయాలు యేర్పడినవి. ఈ సాంప్రదాయాలు సుస్థిరము కావలసియుండును.

మొట్టమొదటిసారి 1952 లో యెన్నికలు జరిగినప్పుడు సుమారు నాలుగు నెలలపాటు వీని నిర్వహణ విస్తరింపబడియుండెను. రెండవసారి యెన్నికలు యించుమించుగా రెండు నెలలు జరిగియుండెను. ఇంత కాలయాపనము యెన్నికలమీద జరుగుట అభిలషణీయము కాజాలదు. కావుననే యీసారి యెన్నికల కమిషన్, యీకాల వ్యవధిని చాల తగ్గించుటకు నిశ్చయించినది. ఒక వారము రోజులలో సమస్త దేశములోను యెన్నికలను పూర్తిచేయుటకు ఎన్నికల కమిషన్ నిర్ణయించినది. ఈ నిర్ణయము మిక్కిలి సమంజసమైనది. 1962 సంవత్సరము మార్చినెల మొదటి వారములో ప్రారంభమై ఒక వారము దినాలలో దేశమంతటను యెన్నికలు పూర్తియై ఫలితాలను గూడ ప్రకటించుటకు యెన్నికల కమిషన్ తన కార్యక్రమమును నిర్ణయించి ప్రకటించినది. పూర్వమువలె యెన్నికలలో నిలచు ప్రతి అభ్యర్థి కొక పెట్టెను ప్రత్యేకించక, బ్యాలట్ పత్రముమీదనే అభ్యర్థుల పేర్లను, గుర్తులను యేర్పాటు గావించి ప్రతివోటరు తాను యెన్నుకొనదలచిన అభ్యర్థికి గుర్తుపెట్టుపద్ధతి ప్రకారము 1962 లో యెన్నికలు జరుగగలవు. ఈ పద్ధతి కొన్ని ఉపయెన్నికలలో అమలు చేయబడి, సత్ఫలితాలను యిచ్చినట్లు తెలియుచున్నది. ఈ పద్ధతిని అనుసరించుటచే పూర్వమువలె యిరువదియొక్క లక్షపై చిలుకు బ్యాలట్ పెట్టెలకు బదులుగా సుమారు ఐదులక్షల బ్యాలెట్ పెట్టెలతో సాధారణ యెన్నికలు నిర్వహించబడగలవు.

ఎన్నికల కమిషన్ గావించిన ప్రకటనలో అఖిలభారత స్థాయిలోను, వివిధ రాష్ట్రాలలోను గుర్తించబడిన రాజకీయ పక్షాలు పేర్కొనబడినవి. అఖిల భారత స్థాయిగల పక్షాలు నాలుగు. అఖిల భారతీయ జాతీయ కాంగ్రెస్, ప్రజా సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనసంఘము అనునవి యీ నాలుగు రాజకీయపక్షాలు. ఈ నాలుగు పక్షాలతోపాటు వివిధ రాష్ట్రాలలో స్థానిక ప్రాధాన్యము కలిగిన రాజకీయ పక్షాలుకొన్నిగుర్తించబడినవి. ప్రజా స్వామికములో వోటర్లు విద్యావంతులై, విజ్ఞానవంతులై యుండుట మిక్కిలి అవసరము. సువ్యవస్థితమై ప్రజాస్వామికమునందు సంపూర్ణవిశ్వాసము కలిగిన రాజకీయ పక్షాలు ప్రజాస్వామిక విజయానికి మిక్కిలి అవశ్యకములు. ఈ దృష్టితో పరిశీలించినప్పుడు యెవరు యేమి చెప్పినప్పటికిని గణనీయమైన మేలైన సంస్థ అఖిలభారత కాంగ్రెస్ మాత్రమే. మన దేశములో సమర్థవంతమై అఖిలభారత స్థాయిగలిగిన ప్రతిపక్షము యింకనురూపొందలేదు.

యు. పి. లో సంపూర్ణానంద్ నాయకత్వం

కొత్తఢిల్లీ, నవం 16

యు. పి. కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీనాయకత్వవివాదంపై సంపూర్ణానంద్ మంత్రివర్గంలోని సీనియర్ పక్షుడు గిరిధర్ లాల్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చించారు.

శ్రీ గిరిధర్ లాల్ డాక్టర్ సంపూర్ణానంద్ నాయకత్వంపై విశ్వాసాన్ని ప్రకటించారని తెలుస్తున్నది.

నాగపూర్ యూనివర్సిటీ తెలుగు విద్యార్థి సంఘం కథానికల పోటీ

నాగపూర్, నవం 16

నాగపూర్ విశ్వవిద్యాలయ ఆంధ్ర విద్యార్థి సంఘంవారు ఈ సంవత్సరం "తెలుగు కథానికల" పోటీ నిర్వహించ నిశ్చయించినారు. ఈ పోటీలో నెగ్గినవారికి ప్రథమ, ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులుండును. కథానికలు పది నిండుపేజీలకు మించకుండా డిసెంబరు 20 వ తేదీలోపల చేరునట్లు ప్రెసిడెంట్, ఆంధ్రా లాడ్జి, తిలక్‌నగర్, నాగపూర్ చిరునామాకు పంపాలని కోరబడుచున్నది.

ఉస్మానియా యూనివర్సిటీ బి. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవం 16

గత సెప్టెంబర్ లో జరిగిన ప్రి- యూనివర్సిటీ కోర్సు (సైన్సు మరియు హ్యుమానిటీస్) పరీక్షలో యీక్రింది నంబర్లుగలవారు కృతార్థులైనారు:

ప్రి. యు. సి. (సైన్స్)

ప్రథమ శ్రేణి (మెరిట్ ప్రకారం)

172 (ఖుదైజా ఖాతూన్) 628 ఎం. లక్ష్మీపతి) 702 755 16 664 694.

ద్వితీయ శ్రేణి: 1 2 3 5 6 7 9 10 11 15 20 32 35 42 43 45 46 56 60 73 85 98 130 31 34 42 48 52 65 66 70 74 78 79 82 85 203 05 66 67 69 79 82 84 85 86 91 305 400 31 40 58 60 504 06 44 58 59 642 44 46 52 54 55 60 62 63 72 78 79 80 86 93 700 04 05 19 53 54 58 60 61 63 68 69 74 89 92 94 95 98 99 800 01 02 03 04 06 11 28 42 43 53 54 92 98 99 901 02 04 06 68 77 1012 13 16 19 20 25 46 49 51 53 54 55 71 1110 23 29.

ప్యాసైనవారు: 8 13 17 19 25 26 27 29 37 44 48 59 66 68 74 77 80 81 82 83 84 88 92 93 95 96 128 32 33 36 40 41 44 47 49 50 51 67 69 71 87 89 91 201 02 09 57 60 61 68 81 90 93 94 301 06 30 40 41 42 50 53 78 79 81 85 91 92 93 95 99 403 43 44 48 49 51 52 62 63 67 68 72 77 79 500 07 25 27 47 52 56 57 60 606 45 61 69 70 74 75 76 77 84 92 701 09 16 18 57 65 72 87 90 96 97 813 40 49 50 93 95 97 905 08 11 13 19 54 57 61 71 1014 17 21 22 23 41 45 52 56 66 72 74 96 97 1107 09 27.

కంప్లీట్ చేసినవారు: 22 23 103 4 5 6 9 10 11 12 13 14 15 16 18 19 20 22 23 53 54 55 57 58 59 60 61 77 88 217 18 20 24 30 31 32 33 36 37 38 40 41 43 44 49 50 51 55 71 72 309 10 14 15 16 19 20 22 55 56 57 58 64 66 69 70 71 72 75 419 20 24 54 86 87 89 91 92 93 509 10 12 15 16 17 21 22 23 28 30 31 32 37 38 63 64 66 67 68 69 75 76 79 82 83 84 85 87 88 89 91 92 93 94 95 96 97 600 02 17 18 21 23 24 25 50 720 23 29 30 34 36 39 41 44 45 47 49 51 75 79 80 85 86 826 59 63 64 68 69 72 74 76 77 79 80 81 82 83 84 85 86 87 89 928 29 34 35 40 42 44 50 51 95 96 98 1001 02 03 04 05 06 26 31 32 33 34 35 37 38 39 57 58 63 64 85 86 90 92 93 98 1101 02 17 19 20 25 39 48.

ప్రి- యు. సి. (హ్యుమానిటీస్)

ద్వితీయ శ్రేణి: 1242 43 45 49 51 52 54 55 1319 23 77 79 1569 1648 50 1785 95 1950 83 92 2086 88 2111 20 26 28 2235 52.

ప్యాసైనవారు: 1161 64 1230 37 38 39 40 46 1325 73 81 88 97 1400 01 09 11 96 1576 84 1626 53 1786 1910 17 18 51 52 58 60 62 63 68 72 73 76 79 84 93 2067 76 2101 16 18 27 30 37 2209 58.

కంప్లీటుచేసినవారు: 1173 76 79 80 83 84 86 96 98 99 1200 01 02 03 04 05 07 09 10 14 15 16 17 18 19 20 22 23 24 59 60 65 66 70 71 72 74 80 85 91 93 99 1301 04 06 07 09 15 28 29 31 37 38 39 40 41 42 43 48 50 53 54 55 56 58 59 60 63 65 68 69 1422 35 39 44 45 46 47 48 49 53 54 55 56 58 60 63 67 69 71 72 73 74 76 78 80 82 85 86 87 90 94 1503 05 07 16 17 21 24 26 27 28 31 33 39 48 54 55 57 58 59 60 62 64 65 66 67 68 71 72 74 75 80 87 88 90 91 92 93 94 95 96 97 98 99 1600 04 09 11 13 14 16 27 35 66 68 72 73 75 76 77 78 79 83 85 86 89 94 96 98 1701 02 03 04 06 07 08 19 30 31 32 33 34 43 46 52 54 57 59 60 61 62 63 64 65 66 67 68 69 73 75 76 77 78 79 80 81 82 83 84 1804 11 12 14 29 36 37 38 39 40 41 46 50 51 53 54 56 59 61 62 68 69 70 73 74 75 76 77 78 79 80 81 84 85 87 88 91 92 93 96 98 1900 02 04 05 07 08 22 23 24 25 26 28 29 31 32 35 40 41 43 44 45 46 48 49 2004 06 12 15 17 18 26 28 29 40 42 45 46 47 48 51 52 57 58 59 61 62 81 83 84 85 92 93 96 2104 36 58 59 60 61 62 69 70 74 88 89 92 93 94 98 99 2201 02 08 12 19 20 21 38 39 44 45 47 48 62 64 75 77 78 82 83 85 87 88 89 90.

నెల్లూరుజిల్లాలో 46 చెర్వులకు గండ్లు

నెల్లూరు, నవంబర్ 16

ఇటీవల కురిసిన అధిక వర్షాలవల్ల నెల్లూరు జిల్లాలో 46 చెర్వులకుగండ్లు పడినవి. ఈవర్షాలవల్ల ఇండ్లు కూలిపోయినవారికి తోడ్పడేనిమిత్తం జిల్లాకలక్టర్ రు. 8 వేల మంజూరు చేశారు.

హరిజన, గిరిజన వెనుకబడిన తరగతుల సమావేశం

మహబూబునగరం, నవం 16

తేది 18-11-60 ఆదివారం 4 గంటలకు ముదిరాజ భవనం (మహబూబునగరం)లో శ్రీ బి. వెంకటస్వామి (అధ్యక్షులు ముదిరాజ మహాసభ ఆంధ్రప్రదేశ్) అధ్యక్షతన హరిజన, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల కార్యకర్తల సమావేశము జరిగెను. ఈ సమావేశమునకు హైదరాబాదు వెనుకబడిన తరగతుల సంఘ నాయకులు శ్రీ ఎన్. పోచయ్య, శ్రీ ఆలరాజయ్య, శ్రీపి. పెంటయ్య, శ్రీ రాంచంద్రయ్యగార్లు కూడ హాజరైరి.

ఈ సమావేశము 24-11-60 వ నాడు జరుగు జిల్లా ముదిరాజ మహాసభను విజయవంతం చేయుటకు పిలువబడెను. ఈ మహాసభకు శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి) ప్రారంభోత్సవము చేయగలరు.

శ్రీ కె. నారాయణరావు (ప్రధాన కార్యదర్శి ముదిరాజ మహాసభ మరియు హైద్రాబాదు వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి) గంభీరోపన్యాసము కావించుచు నేటి ప్రజాతంత్రములో కుల మతములకు ఏ విధమైన కావులేదనిరి. కాని కుల మతాలను భారతదేశమునుండి రూపుమాపాలంటే వెనుకబడిన తరగతులవారే పదేపదే వర్ణరహిత మరియు వర్గరహిత సమాజ నిర్మాణమునకై వివిధ సభలలో తీర్మానములు ఆమోదించుచు వర్ణాంతర వివాహముల ద్వారా కృషి సల్పుచున్నారు కాని ఉన్నత వర్గములవారు సహాయపడుట లేదని సభికులకు విజ్ఞప్తి చేసిరి.

మన ప్రియనాయకుడగు శ్రీ డి. సంజీవయ్య నాయకత్వమున హరిజనులు, గిరిజనులు మరియు వెనుకబడిన తరగతుల వారందరు సంఘటితులై పీడితవర్గముల యొక్క దారిద్ర్యమును రూపుమాపుటకు కృషి సల్పగలరని ఉద్బోధించిరి.

శ్రీ బి. వెంకటస్వామి ఉపన్యసిస్తూ సంఘటితశక్తితో హరిజనులు, గిరిజనులు మరియు వెనుకబడిన తరగతుల వారు అస్పృశ్యతను, దారిద్ర్యమును, అనాచారమును, అధర్మమును, అవిద్యను భారతదేశమునుండి రూపుమాపి భారతదేశ పితామహుడు మహాత్మాగాంధి కలలుగన్న రామరాజ్యమును స్థాపించగలరని సభికులను కోరిరి.

తర్వాత శ్రీ హసన్ మహమ్మద్ పహిల్వాన్ హరిజన, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల సంఘపక్షమున ముఖ్యమంత్రి డి. సంజీవయ్యగారికి ఘనస్వాగతమిచ్చుటకై కన్నీరుగా ఎన్నుకోబడెను.

హరిజన నాయకులగు శ్రీరాజయ్య కృతజ్ఞతాభివందనముల తర్వాత సభ ముగిసెను.

పరిపూర్ణ నిరాయుధీకరణ చర్చలు

తూర్పు- పశ్చిమరాజ్యాలు పునః ప్రారంభించాలని కోరే 11రాజ్యాల తీర్మానం

రాజకీయ సంఘంలో శ్రీ కృష్ణమీనన్ ప్రతిపాదన

ఐక్యరాజ్యసమితి, నవం 16

భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పరిపూర్ణ నిరాయుధీకరణకు ఉద్దేశించి రాయబారాలను తూర్పు- పశ్చిమ దేశాలు పునః ప్రారంభించాలని జనరల్ అసెంబ్లీ ఉత్తర్వు జారీచేయాలని కోరే 11 రాజ్యాల ముసాయి దా తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాని ఆయా దేశాలతో వారాలు తరబడి జరిపిన చర్చల్నిబట్టి దీనికి అందరి యొక్క ఏకగ్రీవ సమర్థన లభించడం లేదన్నారు.

వ్యతిరేకులుంటే బహుశా యీ తీర్మానంపై ఓటింగ్ జరగాలని పట్టుపట్టకపోవచ్చునని భారతీయ వర్గాలు పేర్కొన్నవి.

బర్మా, కాంబోడియా, ఘానా, ఇండోనీషియా, ఇరాక్, మొరాకో, నేపాల్, ఐక్యఅరబ్ రిపబ్లిక్, యుగోస్లేవియా కూడ ఈ తీర్మానాన్ని కలసి ప్రతిపాదించినవి.

99 రాజ్యాలకు సభ్యత్వంగల ప్రధాన రాజకీయ సంఘంలో శ్రీ కృష్ణమీనన్ యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించబడే సమయం వచ్చేవరకూ వేచిఉండాలనే దృఢధోరణిన యీ తీర్మానాన్ని ప్రతిపాదించడంలో చాలా జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం కూడ పరిస్థితి అలాగే ఉండటం విచారణీయంగా ఉందన్నారు.

జపాన్ ప్రతినిధి డా॥ కోటోమట్సు దైరా యీ తీర్మానాన్ని బలపరుస్తూ తమ ప్రజలకు అణుబాంబుల విషఫలితాలు తెలుసునన్నారు.

ఉభయఅగ్రకూటములలో ఒకరిపై ఒకరికి ఉండగల అనుమానాల్ని తొలగించడానికే యీ తీర్మానం ఉద్దేశిస్తున్నదని శ్రీకృష్ణమీనన్ అన్నారు- ఈ తీర్మానం కృశ్చేవ్ ప్రతిపాదనల్ని పోలిఉన్నట్లు అమెరికా అనుమానించనవసరం లేదన్నారు.

కృష్ణాగోదావరి జలాల వివాదం

నాగపూర్, నవంబర్ 16

కృష్ణా గోదావరి జలాలతంపకంపై 1951 లో జరిగిన ఒప్పందాన్ని సవరించుటకు మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని సమర్థిస్తూ మహారాష్ట్ర శాసన మండలి ఒక అనధికార తీర్మానాన్ని ఆమోదించినది.

నెహ్రూ జాతీయత సన్యెట్ సేన్ జాతీయత వంటిది

నగరంలో జరిగిన జయంతి సమావేశంలో శ్రీ రాజూర్కర్ ప్రసంగం

హైదరాబాదు, నవం 16

"మన నాయకుడు జవహర్లాల్ నెహ్రూ ఇంకా శారీరకంగా, మానసికంగా చక్కని ఆరోగ్యం కలిగి ఉన్నారు. అందువల్ల ఆయన తర్వాత ప్రధాని ఎవరు అని ప్రశ్నించుటకు వలసిన అవసరం లేదు. ఆలాంటి ఆలోచనలన్నీ ప్రజల్ని పెడదారి పట్టించడానికే" అని ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా వివేకవర్ధని సాయంకళాశాలలో జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ రాజూర్కర్ అన్నారు.

1920-30 ప్రాంతాల్లో నెహ్రూకు గల ప్రజాస్వామ్య దృక్పథాన్ని గురించి కూడా ప్రస్తావిస్తూ శ్రీ రాజూర్కర్ ఆ రోజుల్లోనే శ్రీ నెహ్రూ ఇంకా ఉజ్జ్వలుడు కాని రోజుల్లోనే ముస్సోలినీ, హిట్లర్ల ఆహ్వానాల్ని నిరాకరించి ఉన్నాడు. ఆ దేశాలలో ప్రజాస్వామ్యం లేకపోవడమే ఇందుకు కారణం అని తెలిపారు.

ప్రధాని నెహ్రూ జాతీయత సన్యెట్ సేన్ జాతీయత వంటిదని శ్రీ రాజూర్కర్ అన్నారు.

కేవలం కాంగ్రెసువాదులంతా స్వాతంత్ర్య సముపార్జనవరకే ఆలోచించిన రోజులలో ప్రధాని నెహ్రూ ఇంకా భవిష్యత్తులోకి తొంగిచూచి ప్లానింగ్, సోషలిజాల్ని కూడా కాంగ్రెసులో ప్రవేశపెట్టాలని ఆలోచించడం ఆయన దూరదర్శిత్వానికి నిదర్శనమని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య విధానానికి, టోటలిటేరియన్ విధానానికి మధ్యగల భేదాభిప్రాయాలు తొలగిపోగలవనీ టోటలిటేరియన్ రాజ్యాలలోకూడా వ్యక్తి స్వేచ్ఛాదృష్టి ప్రబలుతున్నదనీ శ్రీ రాజూర్కర్ తెలిపారు. నెహ్రూ నాయకత్వాన ఇండియాకు రాజకీయ సుస్థిరత్వమేకాక ఆర్థిక వైభవ స్థితికూడా చేకూరగలదని శ్రీ రాజూర్కర్ అన్నారు.

ప్రిన్సిపాల్ డా॥సత్వలేకర్ కూడా నెహ్రూపట్లగల ప్రజాభిమానాన్ని గురించి వివరించారు.

విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ నీలాకాశస్వామి అధ్యక్షత వహించిన యీ సమావేశం కార్యదర్శి శ్రీ టి. ఎస్. దాస్ కృతజ్ఞతాభివందనంతో ముగిసింది.

ఈ సందర్భంగా జరిగిన లోకజ్ఞానపు పోటీలలో శ్రీ కె. సత్యనారాయణరెడ్డి, శ్రీ వై. వాసుదేవరావు, వక్తృత్వ పోటీలో శ్రీ పి. రామచంద్ర పిళ్ళై, శ్రీ ఎ. సుందర్ మొదలగువారు విజయం పొందారు.

జిల్లా పరిషత్తు, నిజామాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

ఉద్యోగాలకు దరఖాస్తుల పిలుపు

నిజామాబాద్ పరిషత్ అధికారముక్రింద యీ దిగువ ఉద్యోగములకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతగలిగిన అభ్యర్థులు పిలువబడినపుడు నిజామాబాద్ జిల్లా పరిషత్తు ఆఫీసులో సెలెక్షన్ కమిటి యెదుట ఇంటర్వ్యూనిమిత్తం తమ స్వంత ఖర్చులపై హాజరగుటకు సిద్ధముగా నుండవలయును. సెలెక్టుఅయిన అభ్యర్థులు అవసరమైనచో నిర్ణీత శిక్షణపొందవలసి యుండును. దరఖాస్తులు సాదా కాగితముపై దిగువ వివరములతో 10-12-60 లోగా జిల్లా పరిషత్ ఆఫీస్‌కు చేరునట్లుగా పంపుకొనవలయును. (1) అభ్యర్థి పూర్తిపేరు. (2) తండ్రి పేరు. (3) ప్రస్తుత చిరునామా. (4) శాశ్వత చిరునామా. (5) పుట్టిన స్థలము, తేది. (6) విద్యార్హతలు. (7) అభ్యర్థి గత 5 సం॥ లలో సం॥నకు పైగా యుండిన స్థలం. (8) ఇదివరకు ఉద్యోగముననుండివచోవివరములు. అభ్యర్థులకు తెలుగుభాష బాగుగా వ్రాయుట, చదువుట వచ్చి యుండవలయును. కవరుపై ఉద్యోగములో నియామకమునకై దరఖాస్తు అని వ్రాయవలయును. యోగ్యతా పత్రముల నకళ్ళు మాత్రము సక్రమముగా అటెస్టు చేయించి పంపవలెను. షెడ్యూల్డు జాతులు మరియు తెగలు, వెనుకబడిన జాతులకు చెందిన వారి కొరకు యీ దిగువ చూపిన విధముగా ఉద్యోగములు ప్రత్యేకించ బడినవి.

ప్రతి 100 ఖాళీలలో షెడ్యూలు జాతుల మరియు తెగలవారికొరకు 16 ఖాళీలు మరియు వెనుకబడిన తరగతులవారికి 25 ఖాళీలు ప్రత్యేకించబడినవి. ప్రతి అభ్యర్థి నిజామాబాద్ జిల్లాలో ఏ సబ్ ట్రెజరీలో నైనా రూ. 5 యీ క్రిందచూపిన ఫండ్‌లో అకౌంటుక్రింద జమచేసి సదరు చాలాను దరఖాస్తుతో జతచేసి పంపవలెను.

S. II-Deposits and Advances [Deposits not bearing interest] 3. Other deposit accounts-Deposits of Local Funds A District Funds – Zilla Parishad Fund. Nizamabad Zilla Parishad.

పై ఫీజు సెక్రెటరి, జిల్లా పరిషత్ పేర క్రాస్ చేసిన పోస్టలుఆర్డరుద్వారకూడ పంపవచ్చును. అట్టి పోస్టల్ ఆర్డరులు దరఖాస్తుతో జతపర్చ వలయును. మనియార్డరుద్వారా గాని, పోస్టలు బిళ్ళల రూపములో గాని మరి యే ఇతరవిధముగాగాని ఫీజు చెల్లించడము అంగీకరించ బడదు. షెడ్యూలు జాతులు, వర్గములు మరియు వెనుకబడిన జాతులవారి రుసుము చెల్లించ నవసరములేదు. వీరి విషయములో వయఃపరిమితి 5 సం॥ల వరకు సడలింపబడును. తెలంగాణా అభ్యర్థులకు 30 సం॥ల వయస్సు వరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు అర్హత గలదు. షెడ్యూల్డ్ జాతులు, వర్గములు మరియు వెనుకబడిన జాతులవారు తహసీల్ దారు లేక సోషల్ సర్వీసు ఆఫీసర్ లేక మెజిస్ట్రేట్ వద్దనుండిగాని తమ కులాన్ని నిరూపించే సర్టిఫికేట్ నొకదానిని దరఖాస్తుతో జతచేసిపంపవలెను.

సీరియల్ నెం.	పోస్టు పేరు	జీతాల స్కేలు	ఖాళీల సంఖ్య	10-12-60 కు వయఃపరిమితి	విద్యార్హతలు
1.	అసిస్టెంట్ టీచర్	45-120	75	సం॥ 18-25	మెట్రిక్ పరీక్ష ఉత్తీర్ణత లేక దానికి సమానమైనవిద్యార్హతలుగా ట్రేనింగ్ పొంది యుండవలెను.
2.	గుమస్తాలు (రిజర్వు)	50-120	10	18-25	మెట్రిక్ లేషన్‌గాని సమానార్హతలు.
3.	గ్రామ సేవకులు	50-120	25	18-25	మెట్రిక్ లేషన్ లేక సమానార్హతలు.
4.	గ్రామ సేవికలు	50-120	5	18-25	మెట్రిక్ లేదా సమానార్హతలు లేక మూడవఫారము ప్యాసై, చేతిపనులు మొదలగువానిలో శిక్షణ పొందిన వారుకూడ అర్హులు.
5.	జీపు డ్రైవర్ (రిజర్వు)	41-65	2	18-35	డ్రైవింగ్ లైసెన్సు
6.	టైపిస్టులు	50-120	4	18-25	టైప్‌రైటింగ్ మెట్రిక్ లేట్ అయి యుండవలెను.
7.	మెటర్నిటీ అసిస్టెంట్	సం॥ నకు రు. 480/-	14		ఆమోదించబడిన సంస్థలనుండి మిడ్ వైఫ్ సర్టిఫికేట్ గలవారు.

పరున నెంబరు 1 లో నుదహరించిన పోస్టులకు తగినంతమంది శిక్షణపొందిన అభ్యర్థులు లభించని పక్షంలో ట్రేనింగ్ పొందని మెట్రిక్ లేట్లు ఎన్నుకొనబడుదురు. అట్టి అభ్యర్థులు 80-60/80 రూ॥ స్కేలు యివ్వబడును. (2) డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీచే ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఖాళీలు వచ్చినపుడు నియమింపబడుదురు. సెలెక్షన్ కమిటి ఎన్నుకొన్నంత మాత్రాన ఖాళీలు లేకున్నా నియమింపబడవలెనన్న నిబంధనలేదు. తెలంగాణలో 15 సం॥ పాటు నిలకడగా నున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

(సం॥) సెక్రటరీ, జిల్లా పరిషత్, నిజామాబాద్.

కాశ్మీరి షాల్
రు. 2-50 మాత్రమే

మా నూతన పథకము క్రింద కాశ్మీరి షాల్ సైజు 96"×54" ఎంబ్రాయిడరీగలది. రు. 2-50 కు మాత్రమే లభించును. పోస్టేజి నము. వెంటనే వ్రాయండి.

Kashmir Shawl House,
(Durgiana 27
AMRITSAR)

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, నవంబర్ 18

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు 7-40 గాంధీకథ 8-00 ఆం. వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండిరిలే) 1-00 శ్రీలకు (హిందీ) 1-30 థోందూశాస్త్రి

రాకపోకలు

ప్రధానికాళాభామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి 1960 నవంబరు 17 వ తేదీ ఉదయం 5-50 గం లకు తెనాలి నుంచి హైదరాబాదుకు తిరిగివస్తారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నవంబర్ 18 న కారులో నాగార్జునసాగర్ వెళ్లుకారు అచటినుండి విజయవాడకు వెళ్ళి నవంబర్ 21 న ఆదివీడు గ్రామ నీటి పంపక పథకానికి ప్రారంభోత్సవము చేసి తిరిగి నవంబర్ 22 న హైద్రాబాద్ చేరుతారు.

బేసిక్ విద్యావ్యవహారాల ప్రత్యేక సంఘము నవంబరు 18న హైదరాబాదునుండి బయలుదేరి వాల్తేరు వెళ్తుంది; 19వ తేదీన శ్రీకాకుళము. 20వ పెంటపాడు వెళ్ళి 23వ తేదీన తిరిగి హైద్రాబాదు చేరుతుంది.

కలకత్తాలో మూడువారాలపాటు సాగే పబ్లిక్ హెల్తు నివుణుల గోష్ఠిలో పాల్గొనడానికి వరంగల్లులోని పబ్లిక్ హెల్తు వ్యవహారాల ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు డా॥ ఎ. ఎం. భూసాయుద్దీన్ కలకత్తాకు వెళ్లారు.

గ్రామదాన గ్రామాలు

మదురై, నవంబర్ 16

గ్రామదానపు గ్రామాల్లో భూస్వాములు ఈ ఉద్యమ ప్రగతికి భంగకరముగా వ్యవహరించేపక్షంలో సత్యాగ్రహము జరిపి తమ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళాలని అఖిల భారత సర్వ సేవాసంఘము ఒక నిర్ణయాన్ని తీసుకున్నది.

కుప్తాపూర్ కర్: ఖయాల్, 1-50 తె-వా, 2-00 వీణ: నిలయ విద్యార్థులు 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2.50 వాతావరణసూచన, వ్రసారసమాప్తి.

9-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 4-15 వ్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కింగ్ లియర్ నాటిక (ఉర్దూ) భజన్ 7-00 తె-వా, 7-15 గాంధీకథ(ఉర్దూ) 7-30 కర్ణాటక సంగీత కచేరి 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రాణస్నేహితుడు నాటిక, రచన: ఎ. రామకృష్ణరావు 9-45 సుగమ్ సంగీత్: లక్ష్మీ శంకర్ సంగీత నిర్వహణ: మంచాల జగన్నాధరావు 10-00 థోందూశాస్త్రి కుప్తాపూర్ కర్: ఖయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 6-45 వ్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 కె ఎస్.ఆర్ బాలకృష్ణశాస్త్రి 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వీణ: నిలయ విద్యార్థులు 2-20 కె. ఎస్.ఆర్. బాలకృష్ణశాస్త్రి 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

8-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామలక్ష్మి, స్త్రీల కార్యక్రమము, రంగులరాట్నం, పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగల చిన్నపాలు 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం.వా, 9-15 భక్తి మకరంద్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (హైద్రాబాదు నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీకథ, భజన్ 8-00 ఆం-వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, వినోదాల వీరయ్య, వద్యపఠనము, ఇత్తడి రేకుతయారీ, సంభాషణ 1-00 చల్లాకృష్ణమూర్తిశాస్త్రి 1-30 లలిత సంగీతం 1-50 తె-వా, 2-00 వ్రసార సమాప్తి.

8-30 శ్రోతలుకోరిన పాటలు 8-45 మాధ్యమికపాఠశాలలకు 4 15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామలక్ష్మి స్త్రీల కార్యక్రమము, రంగులరాట్నం పిల్లల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగల చిన్నపాలు 7-30 మద్రాస్ వలె 9-00 ఆం-వా, 9-15 శ్యామరాజకృతి సమామ్నాయం 9-30 హైదరాబాద్ వలె 9.45 చల్లాకృష్ణమూర్తిశాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

భమ్మంజిల్లాలో కొత్తగా చేపట్టిన పనులు

ఖమ్మం, నవం 16

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ఖమ్మం జిల్లా సమితి ప్రాంతాలలోని 184 పంచాయతీలు నిర్మాణాత్మకమయిన అనేక కార్యకలాపాలను ప్రారంభించాయి. చేపట్టిన ముఖ్యపనులు కొన్ని రు 8 8 లక్షల వ్యయ మయ్యే 70 మైళ్ళ 8 ఫర్లాంగుల పొడవుండే రోడ్డుపనులు, రు. 70000 లు ఖరీదుచేసే పాఠశాలల భవనాలు పదకొండు నిర్మాణం. రు. 1.05 లక్షల వ్యయంకాగల 57 బావుల త్రవ్వకం అలాగే సమితితర ప్రాంతాలలో రు. 1.21 లక్షల వ్యయముతో 24 మైళ్ళ 5 ఫర్లాంగుల పొడవురోడ్డు నిర్మాణం. రు. 786 10ల ఖర్చుతోగల 86 బావుల త్రవ్వకం పనులు కూడ ప్రారంభించారు.

ఆదాడు జరిగిన సభకు ప్రారంభోపన్యాసం ఇస్తూ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు పై పనులను పేర్కొని, వాటి నిర్వహణకు పంచాయతీ రాజ్యం క్రింద కల్పించబడే సమస్త అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకునేలా సమితులకు, పరిషత్తులకు ప్రజలు పూర్తి సహకారాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, జిల్లా పరిషత్తులోగాని లేక దాని స్థాయీ సంఘాలలోగాని ఆమోదించిన ఏ ఒక్క తీర్మానానికి ఓటింగు అవసరం లేకుండా పోయిందనీ, ముమ్ముందు కూడా ఈవిధాభిప్రాయం కొనసాగాలని తానాశిస్తున్నానని అన్నారు.

సూర్యాపేట తాలూకాలో షంటలనష్టం

శిస్తుమాఫీ యివ్వాలని

తాలూకా, కాంగ్రెసుఅధ్యక్షుల విజ్ఞప్తి

సూర్యాపేట, నవం 16

ఈ సంవత్సరం సూర్యాపేట తాలూకాలో యేవో కొన్ని గ్రామాలు మినహా ఇంచుమించు అన్నిగ్రామాలకు పునాస, రబ్బీపంటలకు చెందిన శిస్తులు మాఫీఇవ్వాలని సూర్యాపేట తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అనిరెడ్డి రంగారెడ్డి ప్రభుత్వానికివిజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్యాపేట తాలూకాలో ఈ సంవత్సరం అన్నిపంటలూ దెబ్బతిన్నాయి. తాలూకా కాంగ్రెసుకు అందిన సమాచారాన్నిబట్టి సగటు పంట కాలుగవ వంతు కూడ పండలేదనేది ధృవపడుతున్నది. వర్షాలు సకాలములో కురియనందున రబ్బీ పంట బొత్తిగా పండకుండా పోయిందని అనుకొనక తప్పటలేదు. ఈ కారణంగా తాలూకాలో పునాస, రబ్బీపంటలనుపొందిన శిస్తులుమాఫీచేస్తూ అలివంటకు చెందిన శిస్తు, అయా గ్రామాదుల పరిస్థితులబట్టి మాఫీ యివ్వాల్సిన గ్రామాదులకు ప్రభుత్వ అధికారులతో పరిశీలన జరిపినతర్వాత మాఫీ యివ్వవలసినదిగా ఆయన విజ్ఞప్తిచేస్తున్నారు.

అదేగాక తాలూకాలో ఈపంటలు పోయినకారణంగా తళాటి బకాయాలు యితర బకాయాల వసూళ్ళు నిలుపుదలచేస్తూ రైతులకు ఆర్థికస్థైర్యం కలిగించుటకుగాను బ్లాకుమరియు వాన్ బ్లాగ్ అనే విచక్షణ లేకుండా తాలూకా అన్నిప్రాంతాలకు విరిగిగా రిలీఫ్ ఫండ్ యిచ్చి భవిష్యత్తు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కూడా ఆయన కోరారు. (ఒ. వి.)

సిద్దిపేటలో అంతర్వర్ణ విందు

సిద్దిపేట, నవం 16

నవంబరు 18వ తేదీన మెదకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి అంతర్వర్ణ విందు నొకటి సిద్దిపేటయందు యేర్పాటుచేసిరి. ఈ విందులో స్థానిక ప్రభుత్వాధికారులు వాయకులు పాల్గొనిరి. రాత్రి ఆంధ్రప్రదేశ సాంఘిక సంక్షేమ సాంస్కృతిక సంఘము (హైద్రాబాదు) వారు అస్పృశ్యతా నివారణోద్యమ ప్రచారానికై నిర్దేశించబడిన "బలిదానం" అను సామాజిక నాటకాన్ని ప్రభుత్వోన్నత పాఠశాలావరణంలో ప్రదర్శించిరి. నాటకము మొదటి 4 అంకములవరకు బాగున్నది. ఇందులో పాల్గొనిన వారిలో ముఖ్యంగా శివం, వియ్యన్న పంతులు, కల్యాణి పాత్రధారులు ప్రశంసార్హులు. పిచ్చియువకుడుగా నటించిన శివంపాత్రధారి అసామాన్యమైన ప్రతిభను జూపి ప్రేక్షకుల మన్ననల నందెను. సత్యం పాత్రధారి స్టేజికి క్రొత్తవాడుగా నున్నట్లున్నది. పోషల్ వెల్ఫేర్ డైరెక్టరు కుమారి నృత్యప్రదర్శనము చక్కగా నున్నది. (ఒ. వి.)

ఋతుప్రబంధం కృతి సమర్పణం

విజయవాడ, నవంబరు 16

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారికి దేవాలయములో శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి తాము నూతనముగా రచించిన "ఋతుప్రబంధము" అను కావ్యమును కృతిగా సమర్పించారు. షడ్ఋతువుల ధర్మములు, ప్రాశస్త్యము ఈ కావ్యమునందలి ఇతివృత్తము.

నోబుల్ శాంతి బహుమానానికిఅర్హుడు మన నెహ్రూజీ

దేశంలో పలుతావుల్లో నెహ్రూ జయంత్యుత్సవ సభలు

(మా వి)

కర్నూలు, నవం 16

"ప్రపంచానికి మార్గదర్శకుడు, శాంతిప్రియుడు మన ప్రధాని శ్రీ నెహ్రూ" అని మొన్నటిరోజున శ్రీ పండిత జవహర్ లాల్ నెహ్రూ) అన్మదినోత్సవ సందర్భంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య పై విధంగా అన్నారు.

ఈ బహిరంగసభ జిల్లా కాంగ్రెసు కార్యాలయ ఆవరణలో జరిగింది. శ్రీ పాలాది రామయ్య అధ్యక్షత వహించారు.

తర్వాత శ్రీ యస్. కె. లింగం (ఎం. ఎల్. ఏ.) మాట్లాడుతూ శ్రీ నెహ్రూ, మహాత్మాగాంధీజీ పేర్లతోనే కాంగ్రెసు ఎన్నికలలో గెలుస్తున్నది. కాని వారి సిద్ధాంతాల ప్రకారం మనవాడుకులు నడుచుకోవడములేదు. ఈ సంస్థలో చీకవురు గుబుండబట్టి, మరియు మన రాష్ట్రానికి హరిజన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఎన్నికయినందు వల్ల కొందరు అభివృద్ధి నిరోధకులు; భూస్వాములు ఎలాగయినా శ్రీ సంజీవయ్యను దింపివేయాలని చూస్తున్నారు. మరి ఈ దేశము "పాలెగాళ్ళ"కే అప్పజెప్పాలా లేక ప్రజాస్వామిక పద్ధతులలో నడుపాలా తెలియడము లేదు. తర్వాత శ్రీ బియాబాని సాహెబ్ శ్రీ నెహ్రూగారికి "నోబుల్ బహుమతి" యివ్వాలని; రావాలని ప్రార్థించాలన్నారు. శ్రీ కాసుల చిన్నతిమ్మయ్య, శ్రీ అబ్దుల్ గనిఖాన్ శ్రీ యం. రామకృష్ణారెడ్డి, శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడారు.

శ్రీ నెహ్రూ దినోత్సవ సందర్భంలో ఉదయంనుండి కర్నూలు పట్టణంలోని పాఠశాలలు, వివిధ సంఘాలు, పట్టణ కాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో శ్రీ నెహ్రూ జ్ఞానకార్థమై ఆటలపోటీలు నిర్వహింప బడినవి. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులు శ్రీ యస్. రామలింగయ్య గెలుపొందిన బాలికలకు బహుమతులు పంచిపెట్టారు.

ఆటుపిమ్మట బ్రహ్మాండమైన శ్రీ నెహ్రూ చిత్రపటానికి పురవీధులగుండా ఊరేగింపు జరిగింది.

మరియు స్థానిక బి. టి. కళాశాలలో జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణశెట్టి అధ్యక్షతన "బాలలదినోత్సవము" అతివైభవముగా జరిగింది.

స్థానిక "ఉషా" కుట్టుపని కేంద్రములో శ్రీమతి పి. వసుంధరాదేవి అధ్యక్షతన సభ జరిగింది.

స్థానిక స్త్రీ జనాభ్యుదయ కార్యాలయములో కుమారి సి. మాణిక్యం ఆధ్వర్యాన బాలల దినోత్సవము జరిగింది. జిల్లాకలెక్టరు సతీమణి అధ్యక్షత వహించారు.

ఆళ్లగడ్డ చాగలమర్రి గ్రామాలలోకూడా బాలలదినోత్సవాలు అతివైభవంగా జరిగినవి.

నంది కొట్కూరు గ్రామంలో భారతరత్న శాంతిదూత శ్రీ పండిత జవహర్ లాల్ నెహ్రూ) 71వ జన్మదినోత్సవము బాల సంస్కరణ మండలిచే అతివైభవముగా జరుపబడినది.

ఆరోజుఉదయం జాతీయపతాకము ఎగురవేయబడిన తర్వాత బాల సంస్కరణమండలిబాలబాలికలచే ఈశ్వర ప్రార్థన స్తుతి జరిగింది. ఆటుపిమ్మట మధ్యాహ్నము శ్రీమతి కమలతిలక్ అధ్యక్షాన సూత్రయజ్ఞము, అగ్నిహోత్రము బాలబాలికల ఉపన్యాసములు మహిళా సమాజములో జరిగినవి.

తర్వాత శ్రీ బ్రహ్మచారి మోక్షేశ్వర స్వామి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. బాలబాలికలు, పెద్దలు శ్రీ నెహ్రూ జీవితమును గురించి వారు చిరకాలము ఆయురారోగ్యములతో ఉండాలని ఉపన్యసించారు. ఈ ఏర్పాట్లన్నీ శ్రీ డి. వి. స్వామి శ్రీ సూదిరెడ్డిరామి రెడ్డిమిల్లులో ఏర్పాటు చేశారు.

నందికొట్కూరులోని పాఠశాలల బాలబాలికలంతా బాలల దినోత్సవమును అతివైభవముగా జరిపినారు. యీ సందర్భంలో శ్రీయుతులు ఎం. బసిరెడ్డి, సూదిరెడ్డిరామిరెడ్డి, వెంకటయ్య, కృష్ణమూర్తి. వి. సుబ్బరాయుడు, యస్. చిన్న నరసన్న, టి. జి. బసన్న, వేములవెంగయ్యశెట్టి, జి. శంకరప్ప పాల్గొన్నారు.

విజయవాడలో

నెహ్రూజీ జన్మదినోత్సవ సందర్భముగా విజయవాడ మునిసిపాలిటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్. రోటరీక్లబ్ మొదలయిన సంస్థలవారు శిశుప్రదర్శన నిర్వహించారు. నాటి సాయంత్రము పోటీలలో గెల్చిన శిశువత్సరాల లోపు పిల్లలకు బహుమతులను గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో పంచారు.

పట్టణ కాంగ్రెసు కార్యాలయం వద్ద అధ్యక్షులు శ్రీ మరుపిళ్ళచిట్టి నాటిఉదయం పిల్లలకు, మిఠాయిలు, బూరాలు పంచారు. 72 పావురాలను ఎగురవేశారు. సాయంత్రం హిందూ హైస్కూలులో బహిరంగసభ జరిగినది.

...—

నల్లగొండ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు ఉపఎన్నిక

రిజర్వుస్థానానికి ఈనెల 19, 20 తేదీలలో

హైద్రాబాద్, నవం 16

నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంనుంచి రిజర్వు స్థానానికి జరుగవలసి వున్న ఉపఎన్నికకు, 1960 నవంబరు 19, 20 తేదీ (శని, ఆదివారాలు) లలో ఉదయం 8 గంటలనుంచిసాయంత్రం 4 గంటలవరకు పోలింగు జరుగుతుంది. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలో యీ క్రింది శాసనసభ నియోజకవర్గములు ఉన్నాయి:-

165 - కల్వకుర్తి, మహబూబ్ నగరం జిల్లా, 240 - సూర్యాపేట నల్గొండ జిల్లా, 241 - రామన్నపేట నల్గొండ జిల్లా, 242 - భువనగిరి నల్గొండ జిల్లా, 243 - ఆలేరు నల్గొండ జిల్లా, 244 - చిన్నకొండూరు నల్గొండ జిల్లా, 245 - నల్గొండ నల్గొండ జిల్లా, 246 - నకిరేకల్ నల్గొండ జిల్లా, 247 - హుజూర్ నగరం నల్గొండ జిల్లా, 248 - మిర్యాలగూడెం నల్గొండ జిల్లా, 249 - దేవరకొండ నల్గొండ జిల్లా.

పైన పేర్కొన్న శాసనసభ నియోజకవర్గములలో, 1960 నవంబరు 19వ తేదీన ఓటింగు జరుగు పోలింగు కేంద్రాల జాబితాలూ, నవంబరు 21 వ తేదీన ఓటింగు జరుగు కేంద్రాల జాబితాలు, నల్గొండ పార్లమెంటు నియోజక వర్గంలోని, కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేటు, సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, జడ్జీలు, మున్సిఫ్ కోర్టులు, తహశీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, పోలీసు స్టేషన్లు, జిల్లా పరిషత్తు, మునిసిపల్ కమిటీ, పంచాయతీల కార్యాలయాలలో నోటీసు బోర్డులపై ఉంచబడినాయి. ఈనియోజక వర్గంలోని తహశీలు కార్యాలయాలు, ఆర్. డి. ఓ. కార్యాలయాలలో, నల్గొండ, మహబూబ్ నగరము జిల్లా కలెక్టర్ల కార్యాలయాలలో కూడా యీ జాబితాలు ప్రజలసమాచారార్థమై ఉంచబడినాయి.

జూదరుల పట్టుబడి

నిజామాబాద్, నవం 16

ఈనెల 10 వ తేదీరాత్రి శ్రీ సీతారాంసింగ్ (యస్. ఐ) శ్రీ యాకుబ్ అలీ (యస్. ఐ హెడ్ క్వార్టర్) శ్రీ అబ్దుల్ అవిజ్ (ఏ యస్. ఐ.) సాయి బాబ్ క్లబ్ కలీల్ వాడినిజామాబాద్ పై దాడి జరిపి ఎనిమిదిమంది జూదరుల పట్టుకొనియుండిరి. రు. 1187.32 కుర్చీలు టేబులు జప్తుచేసియుండిరి.

రు. 700 చోరీ

12 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు స్టేట్ బ్యాంకు నుండి క్యాజపురపాలక సంఘ చప్రాసీ వద్దనుండి రు. 700/- దొంగిలించబడి యుండెను. పోలీసులు దర్యాప్తు జరుపుచున్నారు. (ఒ. వి)

చీట్లపేక ఆటగాండ్రపై పోలీసుల దాడులు

ఇల్లెందు, నవంబరు 16

ఖమ్మంజిల్లా. ఇల్లెందు పట్టణములో సబ్ ఇన్ స్పెక్టరు శ్రీ రత్నారెడ్డి తమ సిబ్బందితో స్టేషన్ బస్తీలో బొగ్గుగని ప్రాంతాలలో దాడులు జరిపి, సుమారు 15మందిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయి చీట్లపేక ఆటగాండ్రకు తగిన ప్రాయశ్చిత్తము చేయించి విడిచిపెట్టినారు. ప్రతి శని, ఆదివారాలలో అక్రమముగా ఇచ్చట చీట్లపేక ఆటలవలన వేల రూపాయలు ప్రజలు పోగొట్టుకోవటము జరుగుతూవున్నది శ్రీ రత్నారెడ్డి తగు విధముగా చర్యలు జరుపుచున్నందున క్రమేణా ఆటలు తగ్గుచున్నవి.

...—

పార్లమెంటు కార్యకలాపాలపై ఆకాశవాణి సమీక్షాప్రసారాలు

న్యూఢిల్లీ, నవం 16

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనూ ముఖ్య సంఘటనలను వివరిస్తూ ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం 14వ తేదీనుం ప్రతిరోజూ రాత్రి 8-55 గంటల నుంచి 5 నిముషాలపాటు ఆంగ్లంలో వ్యాఖ్యానాన్ని ప్రసారం చేస్తున్నది. ఆకాశవాణి మిగతా కేంద్రాలన్నీ దానిని రిలే చేస్తున్నాయి

రోజూ పిడికెడు బియ్యంతో ప్రతివారం అన్నదానం

నల్గొండలో రిజర్వ్‌పోలీసుల సర్వోదయ కృషి

నల్గొండ, నవం 16

స్థానిక పోలీసు అధికారులు శ్రీ డబ్ల్యు. సుబ్బారావు, శ్రీ ఎం. ఏ. మజీద్ ల తీవ్ర కృషి వల్ల ప్రతి పోలీసు కానిస్టేబుల్ తనరోజు రేషన్ నుండి పిడికెడుబియ్యంచొప్పున హెడ్ క్వార్టర్సులో గల 150 రిజర్వు పోలీసులు వారం రోజులు బియ్యం ప్రోగు చేసి 12 వ తేదీ శనివారము మధ్యాహ్నం బీదలకు అన్నదానం చేశారు. ఇదే ప్రకారముగా ప్రతి ఆదివారము అన్నదానం చేయుటకు ప్రతిఆదివారం సేరు బియ్యం మొత్తం కూరగాయలు యితర సామగ్రి ఖర్చులు భరించుటకు శ్రీ సుబ్బారావు ప్రకటించారు. ఈ జిల్లాలో సివిల్ రిజర్వ్ పోలీసులు దాదాపు 1100 వరకు వున్నారు. ప్రతి కానిస్టేబుల్ తన రోజు రేషన్ నుండి పిడికెడు బియ్యం వేసి ప్రతి ఆదివారం అన్నదానము చేస్తూ సంవత్సరమునకు ఒక పర్యాయము వస్త్రదానం చేయుటకుకూడా శ్రీ సుబ్బారావు నిశ్చయించారు. వంటలుమొదలగునవి చేయించుటలో శ్రీ జైరాం శ్రీ రామచంద్రయ్య శ్రీ షేఖ్ యిమాం, శ్రీ ఎమ్. ఎ. అజీజ్ కొందరు పి. సి. సి. లు పాల్గొన్నారు.

కెన్నడీకి జగిత్యాల యువజనుల శుభాకాంక్షలు

జగిత్యాల, నవం 16

అమెరికా నూతనాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన డెమోక్రాటిక్ వాయకుడు సెనేటర్ జాన్ కెన్నడీకి స్థానిక యూత్ ఆర్గనైజేషన్ వారు 10 వ తేదీన టెలిగ్రాం ద్వారా శుభాకాంక్షలు పంపారు. అంతర్జాతీయ తీవ్రతను తొలగించడానికి, తక్షణ నిరాయుధీకరణకు కెన్నడీ కృషి చేయాలని వీరు కోరారు.

పానీయ పానపాత్రాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, నవంబర్ 16

(క్వింటల్ ధరలు)

	రు.	న.	రు.	న.
నానకరాంబు	51	80	55	85
గర్కలు	42	90	45	60
పాలకుర్కులు	58	20	60	70
24 నంబర్లు	68	40	66	90
బంగారుతీగెలు	60	70	66	10
గుజ్జులు	61	80	68	80
గొట్టెలియ్యం				
కుసుమలియ్యం	58	20	59	80
దొడ్డు బియ్యం	50	10	51	80
వెంబర్లు	52	60	56	20
సాంబర్లు	62	50	66	20
కొత్తసాంబర్లు				
నూకలు	40	00	42	00
వరంగల్ సాం॥	66	50	72	80
బన్సీగోధుమలు	57	00	62	00
కుస్మలు	60	80	68	00
కందులు పెద్దవి	42	87	47	88
కందులు చిన్నవి	32	15	40	19
మినుములు	40	00	45	50
పెసలు	45	50	48	50
శెల్లం	88	00	55	00
పెసళ్ళు కొ॥	41	08	44	65
శెల్లకొన్నలు	42	50	48	75
పచ్చ కొన్నలు	88	50	86	00
మిరపకాయలు	120	00	280	00
పసుపు	104	00	105	00
ఉల్లిగడ్డ కొ॥	16	00	25	00
చింతపండు కొ॥	40	00	88	00
నల్ల పులువలు	85	00	86	00
తెల్లనువ్వులు	104	00	115	00
సద్దలు	85	00	86	00
పెద్ద కందిపప్పు	67	00	70	00
చిన్న కందిపప్పు	53	58	56	25
సెనగపప్పు	55	37	56	26
పెసరపప్పు	58	00	60	75
మినుపపప్పు	62	50	64	30
అముదాలు	63	00	65	00
లంకపిండి	41	00	42	87
ఇలాతికాయ చి॥	70	00	76	00
యెర్రనువ్వులు	98	00	102	00
యెర్ర బొబ్బర్లు	52	00	54	00
పల్కునూనె	198	75		
పత్తిగింజలు చిన్నవి కొ॥	88	00	88	62
శర్కరి గోధుమలు	66	00	70	00
యెర్రగోధుమలు	52	50	55	00
ధనియాలు	108	00	117	00
అల్లం				
యెల్లిగడ్డ	25	00	50	00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

ఖమ్మంలో పబ్లిక్ హెల్తు మ్యూజియం

ఖమ్మం, నవం 16

రాష్ట్రపబ్లిక్ హెల్తుశాఖాధైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు యీ నెల 7 వ తేదీన ఖమ్మంలో పబ్లిక్ హెల్తు మ్యూజియంను ప్రారంభించారు. ఖమ్మం కలెక్టరు అధ్యక్షతవహించారు.

మ్యూజియం భవనాన్ని ఖమ్మం మున్సిపాల్టీ ఏర్పాటు చేసింది. ఈ భవనంలో మరొక భాగమందు కుటుంబ నియంత్రణ విభాగం కూడా ఏర్పాటైంది.

ఆంధ్రాయుర్వేద మహామండలి, (హైద్రాబాదు) ఆధ్వర్యాన గురువారము (17-11-1960) వాడుఫీలుఖానాలోని వైశ్య భవనమునందు జరుపబడును. ఆ సాయంత్రము జరిగే ఆయుర్వేదవిద్వత్సమ్మేళనమునకు శ్రీ వప్పుసోమసుందరంగారు(అడ్వోకేట్) అధ్యక్షత వహిస్తారు.

నేడే చూడండి!
పొన్నలూరి బ్రదర్సువారి
కాడెద్దులు ఎకరంనేల
డా॥ ఎన్. టి. రామారావు,
జానకి, రేలంగి, బాలసరస్వతి,
రమణారెడ్డి, నిర్మల,
భానుమతి, పెరుమాళ్ళు.
జగత్- సైదాబాదు
ఆటలు: 6-00, 9-30.
(Nima)

14 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్ యం. వారి
భట్టి విక్రమార్క
(తెలుగు)
దీపక్ మహల్
హైద్రాబాదు
అజంతా
సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి- వరంగల్
రేపటి నుండి:
ప్రకాష్- మంగల్ హాట్
—అశుర్ పిక్చర్స్ విడుదల
(Nima)

నేటి రాత్రి
జి. వి. ఎస్. ప్రొడక్షన్స్
భక్త
రఘునాథ్
(తెలుగు)

తా॥ జమున, సూర్యకాంతం,
కాంతారావు, నాగయ్య,
రేలంగి మరియు
ఎన్. టి. రామారావు, గుమ్మడి.
కమల్- హైద్రాబాదు
ఆటలు: 2-30, 6-0 మరియు 9-30,
చిత్రా- సికింద్రాబాదు
నేడు 2 ఆటలు: 6-0 మరియు 9-30
మరియు లక్ష్మి- వరంగల్
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.
(Trupix)

10 వ సంయుక్త వారము!
శ్రీ విశ్వభారతీ "బర్సాత్ కిరాత్" ఫిల్మ్స్:
(హైద్రాబాద్ దృశ్యములు పంచరంగులలో తీయబడినవి.)
తా॥ మధుబాల, భారత్ భూషణ్, కె. ఎన్. సింగ్.
అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్
(Trupix) —విజయ విడుదల.

4వ సంయుక్త వారము
నటరాజ ప్రొడక్షన్స్
కాలాఆధ్రి
అశోక్ కుమార్, శ్యామ, జానీవాకర్
కృష్ణా లిబర్టీ
హైద్రాబాదు హైద్రాబాదు
నేడు 2 ఆటలు: 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
శ్రీ పిక్చర్స్ విడుదల.
(Trupix)

8 వ సంయుక్త వారము
అశోక్ పిక్చర్స్ కల్పన
అశోక్ కుమార్, పద్మిని, రాగిణి.
రాయల్
హైద్రాబాద్.
నేడ

నేడు 2-30 నుండి విడుదల

ఇంపైన పాటలు, వింతైన నృత్యములతో ప్రతివారిని ఆకర్షించు చిత్రము

అంజలీ చిత్రాస్:

కల్యాణి (తెలుగు)

తా: అంజలి, ఇ. వి. సరోజ, టి. ఆర్. మహాలింగం, ఎమ్. ఆర్. రాధ.

సాగర్- హైద్రాబాదు మరియు మార్కండేయ భారత్ వరంగల్ కరీంనగర్

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —ఈస్టుఇండియా విడుదల.

రేపే మ్యాటినీతో విడుదల!

తా: సావిత్రి, జగ్గయ్య, రేలంగి, బాలయ్య, దేవికరాణి.

దీపక్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ శ్రీనివాస్ వరంగల్

ఆటల సమయాలు: 8-00, 6-15 మరియు 9-30 గం.

హెచ్చు తరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు.

(Nima) —నవయుగ రిలీజ్.

లేఖావళి

పత్రికా విలేఖరులు అంటే భట్రాజులా?

ఆర్యా,

భట్రాజులంటే ఎలా ప్రవర్తించేవారో వారిస్తోత్రపాఠములూ బహుపరాకుల విధానాలేమిటో చరిత్రల్లో చదివాము, కొంతవరకు స్వంతంగా కళ్ళతో మా గద్వాల సంస్థానంలో జరిగే విద్వత్సభలూ వగైరాలలో చూచాము. ఆపాగిడించుకో వాలనే ఉబ్బరమూ, అందుకై కొందరిపోషణ వగైరాలు సామ్రాజ్యవాదరాజ్యాంగములోవున్న దేమోకానిప్రజాసామ్యం లోకూడ యీనాడు కనబడుచుండడం భారతదేశ దౌర్భాగ్య చిహ్నము.

"వార్త వలన జగము వర్ధిల్లు" అన్నది భారతశాలంనుండే యుండిన నీతిగా మహాభారతమున విదురనీతి వివరించుచున్నది. అనగా విలేఖరుల పాత్రికు ఆనాటినుండియే గౌరవ స్థానముండినది. ఈవాడుకూడ పత్రికా విలేఖరులకు రాజధానీ నగరాలూ, గొప్ప పట్టణాలు, జిల్లాకేంద్రాలూ వగైరాలలోని పత్రికా విలేఖరులపట్ల రాజకీయ సంఘాలూ, సంస్థలూ, నాయకులూ, ప్రభుత్వ నేతలూ ప్రభుత్వాధికారులూ చక్కగా గుర్తించి గౌరవించి వార్తాసేకరణలో నిర్మలముగానవహరించుచున్నారుకాని తాలూకా ప్రాంతాలూ, మిగతా సాధారణ పట్టణాలూ వగైరాలలో వుండే పత్రికా విలేఖరుల పట్ల అచటి అధికారవర్గము చులకీమలవలేచూచుచున్నారు. ఆయా స్థాని కాలలోని రాజకీయ పైరవీకారుల కబంధహస్తలలో ప్రభుత్వాధికారుల ప్రాణాలుంటున్నవికనుక ఆ నాయకులకు దాసోహమనక వారికితప్పదు. వారాదించినట్లు ఆడక తప్పదు. స్తిమితమైన మనసుతో చేసుకొన్న కార్యతోకూడ విశ్రాంతిగామాట్లాడలేమండీ. ఎప్పుడే నాయకుని కాగ్రహంవచ్చి ట్రాన్స్ఫర్ ఆర్డర్ తెప్పిస్తాడో?" అన్నాడు. ఇదిఅతరాల నిజంగానే వున్నది.

పత్రికా విలేఖరులు అంటే యీ తాలూకాస్థాయిప్రాంతాలలోనాయకులకు కాలికొనగోరులైనారు. పత్రికాయజమానులనూ సంపాదకులనూ సలహా సంఘాలూ వగైరాలలో సభ్యులుగాచేసుకొనేది మా నాయకులే కదా అన్న అహమికతోయీవిలేఖరుల మీద పత్రికా యజమానుల మధ్య పరచిదాడీలూచెప్పి వాహవాగాగామాచేస్తున్నారు. ఇటీవల కొన్ని పత్రికల వారికి స్థానికనాయకులు కొందరు తమకుచూపకుండా వార్తలంపినందుకు తమప్రాపంగాలు వారికారా లేదా అన్న అనుమానంతో పత్రికలవారికి ఆ వార్తలు ప్రకటించవద్దని లేఖలువ్రాశారు. ఆరోజు పేపరులోనే ఆ అందర ఉపన్యాసములూ యథాతథంగా ప్రకటితమైరాగా ఆనాయకుని మొగంఆవిలేఖరిముందే నల్లబడినది. ఇక్కడికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు వచ్చినప్పుడు వారి ఊరేగింపు జరిగినది. ముఖ్యమంత్రి గారిఊరేగింపుఅనిప్రకటించిఅందులో గద్వాల మున్సిపల్ చైర్మన్ తదితర కార్యక్రమ నిర్వాహకులు యెక్కి ముఖ్యమంత్రిగారి ప్రక్కన కూర్చొనగా మావిలేఖరి "ఈఊరేగింపు ఎవరిదండీ?" అనిప్రశ్నించారు. కొందరు నవ్వారు. ప్రధాన నిర్వాహకులు ముఖ్యమంత్రితో అతను శాస్త్రమతి స్తిమితంలేని పిచ్చివాడుఅని పరిచయచేశారు. ఆప్రాంతాలమున్సిపాలిటీలు, ఇతరప్రజాస్వామిక కార్యాలయాల్లో సమావేశాలూ తీర్మానాలూ అన్నీ తమమటుకే గుప్‌చుప్‌గా జరిగిపోతున్నవి. వారంపేనివేదికలేర్పరుత్వానికి శ్రీరామరక్ష. పత్రికావిలేఖరులకు ఆ సమావేశాలు జరిగే తేదీలు, సమయాలూ వగైరాలు తెలియనివ్వకున్నారు. ఇచటకొందరినివిచారించగా మీరే తెలుసుకొని రావాలి. అందుకై కనిపెట్టుకొని వుండాలి అన్నారు ఇక్కడి కొందరు. బాధ్యతాయుతులుగా కనిపించే ప్రజాస్వామిక నాయకులు. ఇకలేకుంటే వారుచెప్పినవి వ్రాశి పంపడంలేదా వారికి ప్రక్కశాళం కొట్టువారికి ఆఫీసుల ఫైళ్లు కూడ లభించడం కష్టంకాదు.

ప్రస్తుతం తాలూకాస్థాయి ప్రాంతాలలో జీతాలులేకున్నాప్రాస్థంగా పనిచేసే పత్రికా విలేఖరులు తమపత్రికలకు వార్తలుసేకరించి ధర్మనిర్వహణ సందర్భంలో భట్రాజులు కావలయునా? పంచమాంగదళసభ్యులు సి.ఐ.డీలుగా చరించవలయునా? లేక పత్రికా విలేఖరులుగా పనిచేసే ఆ ప్రాంతాలలో తలెత్తి బ్రతుకుటకు అవకాశమున్నదా? ఈఅంశములను పత్రికల సంపాదకులు పత్రికా రచయితల సంఘాల నిర్వాహకులు వైజ్ఞానిక వివిధపత్రికా రచయితలు బాగా ఆలోచించి ప్రభుత్వంతోసంప్రదించి వారికి వారి గౌరవ ప్రతిపత్తి నిలబెట్ట వలెనని కోరుచున్నాను.

భారత ప్రభుత్వము పత్రికా విలేఖరులకు జీత బత్తెముల నిర్ణయములుచేసినా యీ తాలూకాప్రాంతాల వారినెవరూ పత్రికా రచయి.

నగర వార్తలు

స్వర్గీయ కురుగంటి ప్రథమ వర్ధంతి సభ

ప్రఖ్యాత వాఙ్మయ పరిశోధకుడు స్వర్గీయ కురుగంటి సీతారామయ్య ప్రథమవర్ధంతి సభ యీనెల 9వ తేదీన వేమనాంధ్రభాషా నిలయంలో నవ్య సాహితీసమితి, ఆంధ్ర విశ్వసాహితి, వేమనాంధ్ర భాషానిలయం, ఆంధ్ర రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాల సంయుక్తాధ్వర్యాన శ్రీ బోయిభీమన్న అధ్యక్షతన జరిగింది.

శ్రీ కొమ్మవరపు సుబ్బారావు స్వర్గీయునితో తనకుగల సాన్నిహిత్యాన్ని వేమనాంధ్రభాషా నిలయం వంటి స్థానికసంస్థల ఉన్నతికి ఆయన చేసిన కృషిని వివరించారు. శ్రీపోతుకూరి సాంబశివరావు మాట్లాడుతూ నవ్యసాహితీ సమితివారు అఖిలభారత తెలుగు రచయితల మహాసభల జరుపడంద్వారా స్వర్గీయుని అంతిమాశాంతను సఫలపరిచారన్నారు. కురుగంటి గ్రంథావళి ప్రచురణకు ఒక కమిటీ ఏర్పడి కురుగంటి కథావళి ప్రచురించబడిందనీ కురుగంటి చిత్రం వేమనాంధ్రభాషా నిలయంలో ఉంచాలనీ కూడా ఆయన అన్నారు. స్వర్గీయ కురుగంటి ఉపాధ్యాయుడుగా, స్నేహితుడుగా, తాత్వికుడుగా, మార్గదర్శకుడుగా తమకు శాశ్వతదివాల్లో సహాయపడేవారని శ్రీ ఎం. ఎస్. రాజలింగం (ఎం.ఎల్.ఎ.) అన్నారు. శ్రీ కోటాటి నారాయణరావు కూడా ప్రసంగిస్తూ ఆయన అముద్రిత గ్రంథాల్ని వెలువరించాలన్నారు. శ్రీ భీమన్న స్వర్గీయుని నిస్పాక్షిక నిర్భీక దృక్పథాన్ని అభినందించారు. తుదకు సంతాప తీర్మానం కావించబడింది.

నవయువక సేవాదళం ఎన్నికలు

లోయర్ ఘూన్ పేటలోని నవయువక సేవాదళ ఎన్నికలు యిటీవల జరిగి శాకూర్ శంకరసింగు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఇతరులు: రజ్జూసింగు (ఉపాధ్యక్షుడు), టి. శివలాల్ (కార్యదర్శి), నరహరి (అసిస్టెంటు సెక్రెటరీ) బి. శివలాల్ (కోశాధికారి), సుందర్ లాల్ (క్రీడా కార్యదర్శి).

సీతాఫలమండి కార్మిక సంక్షేమ కేంద్రం

సీతాఫలమండి కార్మిక సంక్షేమ కేంద్రంలో బాలల దినోత్సవం, నెహ్రూజీ జయంతి జరుపబడిన సందర్భంగా పిల్లల ఆటలపోటీలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మేయర్ శ్రీ దుసాజ్ బహుమతులు పంచారు. తరువాత సినిమా ప్రదర్శనం జరిగింది. దాదాపు 18.0 మంది బాలబాలికలు యీ ఉత్సవానికి హాజరయ్యారు.

అచూమ్యేర్ ఆరేటర్ల క్లబ్

అమెచ్యూర్ ఆరేటర్ల క్లబ్ ఆరవ వార్షికోత్సవం నవంబర్ 14 వ తేదీన రిపెర్టు వ్యాయమూర్తి శ్రీ కందాభీమశంకరం అధ్యక్షతన జరిగింది. నెహ్రూపై ఒక గోష్ఠి జరిగింది. శ్రీ బిలోలికర్, శ్రీ లక్ష్మీనారాయణ, శ్రీ రామాచారి, శ్రీ రాజార్కర్ వాల్గొన్నారు.

గోషామహల్ స్టేడియంవద్ద రాకపోకల ఏర్పాటు

గోషామహల్ స్టేడియంలో 1960 నవంబరు 19వ తేదీన పోలీసు క్రీడోత్సవాలు జరుగు సందర్భంగా రాకపోకలను క్రమబద్ధం చేసి జనసమ్మర్దాన్ని తగ్గించే నిమిత్తం అక్కడ ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8-30 గంటల వరకు దిగువ పేర్కొన్న రాకపోకల ఏర్పాట్లు చేయబడతాయని హైద్రాబాదు, సికింద్రాబాదుల పోలీసు కమిషనరు అందరి సమాచారార్థమై ప్రకటిస్తున్నారు.

దారుస్సలామ్ వైపునుంచి గోషామహల్ కు వచ్చే సైకిళ్ళు, కార్లు, మొదలైనవన్నీ దారుస్సలామ్ టి జంక్షన్ వద్ద హాంపల్లి, ఆగాపూరాల వైపుకు మళ్ళింప బడతాయి.

బేగంబజారు వైపునుంచి మోజంజాహీమార్కెటుదువచ్చే కారులన్నీ, తోప్‌ఖానా మసీదుకు ఎదురుగావున్న ట్రాఫిక్ ఐలండ్ వద్ద నుంచి తోప్‌ఖానా రోడు మార్గంగా మళ్ళింపబడతాయి.

తల సంఘాలవారైనా పట్టించుకోకుండా తాలూకాలలో విలేఖరులంటే "పొవరికి పుట్టినబిడ్డ" అన్నంతవలచనగా భావించడం ప్రజాస్వామికమూ ధర్మమూ కాబోదు. ఇప్పటికింతవరకు తెలుపుకొన్నాము. పత్రికల యజమానులు పత్రికా రచయిత సంఘనిర్దేశలూ యీ విషయాలలో పరిశీలనగావించి వారినాదుకోవలెనని ఆశించుచున్నాను.

ఇట్లు
గొటిముక్కుల కృష్ణమూర్తి.
గద్వాల 11-11-60

సమితి సెక్రటేరియట్‌లో అన్ని దేశాలకూ ప్రాతినిధ్యం

భారత ప్రతినిధి వర్గం సభ్యుడు శ్రీ ఆర్. వెంకటామన్ అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, నవం 16

ఐక్యరాజ్య సమితి సెక్రటేరియట్‌లో ఆఫ్రికా, ఆసియా మున్నగు ప్రాతినిధ్యం లేని దేశాలకు తగు ప్రాతినిధ్యం యివ్వాలని సమితిలోని భారత ప్రతినిధి శ్రీ ఆర్. వెంకటామన్ (మద్రాసు కార్మిక మంత్రి) నేడు 99 దేశాలకు సభ్యత్వంగల బడ్జెటరీ మరియు పరిపాలనా సంఘ సమావేశంలో అభ్యర్థించారు.

భౌగోళికంగా సమ పంపిణీ జరగాలని నిర్ణయించ బడిన 15 సంవత్సరాలకు కూడ ఆ ఆశయం నెరవేరలేదని శ్రీ వెంకట్రామన్ అన్నారు. ఒకటి రెండు సంవత్సరాలలో సభ్య రాజ్యాలన్నిటికి కనీస ప్రాతినిధ్యం లభించాలన్నారు.

కెన్నడీకి కృశ్చేవ్ ఆహ్వానం!

న్యూయార్క్, నవం 16

అమెరికా అధ్యక్షుడు జాన్. ఎఫ్. కెన్నడీని అధికారికముగా రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ ఆహ్వానించగలడని రష్యా రాజకీయ వేత్తలు యిక్కడ "న్యూస్‌వీక్" పత్రికకథనం ప్రకారం అభిప్రాయం వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ముసుపు లసెన్‌హోవర్ రష్యా పర్యటన రద్దయినందున ఇప్పుడు అదే పర్యటనకు రెండిన ఆహ్వానం కెన్నడీ లభించగలదని వారు భావించారు.

మరణ దండన జన్మఖైదుకు మార్పు

హైదరాబాద్, నవం 16

కడప సెషన్స్ జడ్జి తుమ్మల వారాయణరెడ్డికి ఒక హత్య కేసులో విధించిన మరణదండనను జన్మఖైదుకు రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచు తగ్గించివది. ఈ కేసును న్యాయమూర్తులు కృష్ణారావు కుమరయ్యగారలు విచారించారు.

కృశ్చేవ్-మీనన్ చర్చలు

మాస్కో, నవం 16

రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ నిన్న భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్‌ను కలిసి మాట్లాడారు. క్రెమ్లిన్‌లో జరిగిన యీ చర్చల సందర్భంగా రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోకూడా హాజరుఅయ్యారు.

ప్రపంచబ్యాంకునుండి క్యూబా ఉపసంహరణ

వాషింగ్టన్, నవం 16

ప్రపంచ బ్యాంకు సభ్యత్వంనుండి క్యూబా ఉపసంహరించుకున్నదని ఈ వేళ యిక్కడ అధికార ప్రకటన వెల్వడింది. నిన్నటినుండి యీ ఉపసంహరణ అమలులోకి రాగలదు.

ఉస్మానియా వ్యవసాయ కళాశాల లెక్చరర్ శ్రీ కె. ఎస్. సూర్యనారాయణకు ఎకనమిక్స్‌లో డాక్టరేట్ డిగ్రీ యివ్వబడింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కునవంబరు 16

ప్రారంభం	1—69
ముగింపు	81—85

విండ్ స్క్రీన్ వ్యాసులున్న ఆహుతులు బారాదరి గేటుగుండా గోషామహల్ స్టేడియంలోకి ప్రవేశిస్తారు. ఇతరులు కొత్తగా నిర్మించిన ప్రవేశ ద్వారాలగుండా లోనికి వస్తారు.

ఉత్సవాలకు వచ్చే పెద్ద శకటాలన్నీ బేగంబజారు గేటుగుండా స్టేడియంలోనికి ప్రవేశిస్తాయి. ఆహూతులు తమ కారు ప్యాసులను కార్ల విండ్ స్క్రీనులపై అంటించ వలసిందిగా కోరడమవుతున్నది.

బాలల దినోత్సవం

మహబూబునగరము నవంబరు 16

జూనియర్ బేసిక్ మాతవ ప్రాథమిక పాఠశాలలో బాలలదినోత్సవ సందర్భములో (నెహ్రూ జయంతి) మండల కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీయుత. ఎస్. చంద్రయ్య, అధ్యక్షతన సభజరుపబడెను. శ్రీయుతహసన్ మహ్మద్ పహల్వాన్ (ఉపాధ్యాయులు) ఉపన్యసించిరి. అధ్యక్షులవారు బాలురు నెహ్రూపథ అదర్శపౌరులు కావలెనని ఉద్ఘాటించిరి. తదనంతరమువిద్యార్థులకు వినోదకార్యక్రమసందర్భములో బహుమతులు పంచిరి. శ్రీ. కె. పుల్లప్ప (ప్రధానోపాధ్యాయులు) కృతజ్ఞతలతో సమావేశము ముగించ బడినది.

అల్జీరియా సమస్య

ప్యారిస్, నవంబర్ 16

పరిస్థితులు అనుకూలించినప్పుడు అల్జీరియాలో రెఫరెండాన్ని జరుపనున్నటుల ఫ్రెంచి అధ్యక్షులు డీగాల్ నేడు తన మంత్రిమండలికి తెలిపారు.

ప్రకటన

నేను హైద్రాబాద్ అడిక్‌మెట్ హల్కా అలీప్‌లోని ఇల్లు నెం. 1-9-887/1 గలది శ్రీ బానాల నర్సిమ్మ వల్లు గోవయ్యగారి స్వంతఇల్లు కొనుటకుగాను ఒప్పుకొని బయానా ఇచ్చినాను. సదరు ఇల్లు నేను కొనుటకు ఎవరికైన ఏదైన ఆక్షేపణఉన్న యెడల వారము దినములలో నా వద్దికి వచ్చి తెల్పగలరు. గడవు దాటినట్లు పై నెంబరుగల ఇల్లు బాజాఖితారిజిస్టరీ చేయించుకొనబడును. తర్వాత ఎవరి ఆక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు
ఆర్. బస్వయ్య
కిరాణా మర్చెంట్ వ్యాపారం.
జమిస్తాన్‌పూర్ 1-7-468.

ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియపరచడము ఏమనగా (1) పువ్వుల చిన్న ఘంటయ్య అండ్ కో కమీషన్ ఏజంట్లు మరియు బంగారు, వెండి వ్యాపారస్తులు, గాంధీగంజ్, నిజామాబాద్‌లోనుండే భాగస్వామ్యపు దుకాణములలో శ్రీమతి పువ్వుల లక్ష్మిబాయి, శ్రీ పువ్వుల రాజవీరయ్యగారిభార్య ఇమాంబావిడి, సికింద్రాబాద్‌గాయి 2వ భాగస్తురాలిగా నుండిరి. కాని ది. 19-10-60 రోజున సదరు భాగస్తురాలు శ్రీమతి పువ్వుల లక్ష్మిబాయి సదరు రెండు దుకాణములయొక్క భాగము నుండి వేరైనది. మరియు ఆమె కు ఆ తేదినుండి ఆ దుకాణముతో కాని ఆ దుకాణముయొక్క భాగస్తులతో కాని ఏలాంటి సంబంధము గాని హక్కుగాని లేదు.

ఇట్లు
1. ఉప్పల మణెమ్మ
2. ఆముదాల లింగయ్య
భాగస్వాములు.
గాంధీగంజ్ నిజామాబాద్.

కొన్ని మాంగనీస్ గనుల మూసివేత

ఫలితంగా మాంగనీస్ ఉత్పత్తి తగ్గినట్లు లోకసభలో మంత్రి శ్రీ మాలవ్యా వివరణ

న్యూఢిల్లీ, నవం 16

గనులు, చమురు మంత్రిశ్రీ కె- డి. మాలవ్యా నేడు లోకసభలో శ్రీమతి ఇలా పాల్ చౌదరి ప్రశ్నకు జవాబిస్తూ ఇటీవల మధ్యప్రదేశ్, విదర్భలలో కొన్ని మాంగనీస్‌గనులు మూసివేయడంవలన దేశంలో మాంగనీస్ ఉత్పత్తి తగ్గినదన్నారు.

మాంగనీస్ విషయమై ప్రభుత్వ ట్రేడింగ్ కార్పొరేషన్ వలన ఆగనులు మూసివేయబడినవనే వదంతిని మంత్రి ఖండించారు.

ఒకోసారి అనేక గనులు తక్కువ రకం ముడి మాంగనీసును ఉత్పత్తి చేస్తాయనీ, అది ఆర్థికంగా లాభదాయకము కానందున అవి కొనసాగడము జరుగదనీ అన్నారు. లాభం రాకపోయినా ఆ గనుల్ని కొనసాగించుమని ప్రభుత్వం వారికి చెప్పడం సాధ్యము కాదన్నారు.

మాంగనీస్ ఎగుమతులు పెరుగుతున్నవనీ, యీ సంవత్సరం పది లక్షల టన్నులుఅదనముగాఎగుమతిఅవుతున్నదని శ్రీ మాలవ్యా అన్నారు.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ పేర్కొన బడిన పనులు అంగీకరింపబడిన లగాయతు ఆరు నెలలలోగా పూర్తిచేయుటకై 9-12-1960 తేదీ ఒంటి గంట వరకు నిర్ణీత ఫారములపై టెండర్లు కోరబడు చున్నవి:-

	ఖర్చు అంచనా	డిపాజిటు చేయవలసిన పైకం.
సికింద్రాబాద్ పోలీస్ మరియు సి ఎస్ టి శాఖల నాల్గవ తరగతి ఉద్యోగుల నిమిత్తం ఒకటవ రకం మల్టిస్టోరీడ్ క్వార్టర్ల 32 యూనిట్ల నిర్మాణం.	80,000/-	2,000/-

రు. 2 ఖరీదుచేసే టెండరు ఫారములు మరియు మిగతా వివరములకై డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌ను విచారింపవలెను.

ముఖ్య ప్రకటన

యిందు మూలముగా తెలియచేయునదేమనగా శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామిగుట్టపైన 1844 ఫస్లీ నిర్మించి "పావన్న" అనుపేరుతో వ్యవహరింపబడుచున్న ధర్మశాలపై యాత్రికుల సౌకర్యార్థం దేవస్థాన నిర్వాహక కమిటీ వారిచే మరొక అంతస్తును నిర్మించుటకు నిర్ణయించబడినది.

ఇట్టి నిర్మాణమునకు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖవారు కూడా అంగీకరించి యున్నారు. ఒక ధర్మదాతకూడ పై నిర్మాణభారాన్ని భరించుటకు సిద్ధంగా వున్నాడు.

కావున పై ధర్మశాలకు చెందిన వారసు లెవరైనా వుండి తామేపై అంతస్తు నిర్మించదలచినచో నేటినుండి మూడు మాసములలోపు దేవస్థాన కార్యాలయమునకు తమ నిశ్చయమును తెలుపవలసినదిగాకోరుచున్నాను. గడువు దాటిన తరువాత వేరే ధర్మదాతకు నిర్మాణమునకు అనుమతి యివ్వబడును.

ఇట్లు,
దేవస్థానకమిటీ అనుమతిన
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
వై. బసవయ్య.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-

ఒక పత్రిక వెల 7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

రేపు మధ్యాహ్నం 12-00 నుండి విడుదల.

ముగ్గురు నవయువతుల ప్రేమగాథ.

తా: సయీదాఖాన్, మనోజ్, విజయచౌదరి, లలితాపావర్, జీవన్, రాధాకిషన్.

జూబ్లీ పిక్చర్స్

హనీమూన్

దర్శకత్వం లేఖ్‌రాజ్ భక్రీ. సంగీతం సలీల్ చౌదరి.

దిల్‌షాద్ విడుదల.

ఒకే వర్యాయము
దిల్‌షాద్
హైద్రాబాద్.
శుక్ర, శని, ఆది, 4 ఆటలు:
12-00, 3-15, 6-15, 9-30.
మినర్వా సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 3 ఆటలు:
3-15, 6-15, 9-30.

(Nima)

రేపు మధ్యాహ్నం 12-30 నుండి విడుదల

నిత్య జీవితములోని మధుర ఘట్టముల చిత్రించిన అద్భుత చిత్రము.

పుష్ప పిక్చర్స్

నయీమా

తా॥ శ్యామ, బాలరాజ్‌సహాని, దేవికరాణి, పీస్ కన్వల్ మారుతి.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, సంగీతం: రవి. లిరిక్స్: మజ్రూ.

జమ్ ఉద్ మహల్ హైద్రాబాదు & ??? సికింద్రాబాదు

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.

(Trupix) —విజయ విడుదల.